జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 16 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 221 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:01 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఉరితీతా..! ప్రాణాంతక ఇంజక్షనా?

- మరణశిక్ష అమలులో పాతవిధానమే
- సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ,అక్టోబర్15(ప్రజాజ్యోతి): మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మిగతా1 2లో..

## బీహార్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవండి

బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం

న్యూఢిల్లీ,అక్టోబర్15(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువయ్యేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని ప్రధాని మోదీ మిగతా 2లో..

# పాక్-అప్ఘాన్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం

## కాల్పులతో మళ్లీ భగ్గమన్న సరిహద్దు ప్రాంతాలు

## 40 మందికిపైగా తాలిబన్, ఫైటర్లు మృతి



బలూచిస్థాన్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): పాకిస్థాన్%-% అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో మరోసారి యుద్ధ వాతావరణం నెలకొంది. అక్టోబర్ 11న అఫ్గాన్ బలగాలు పాక్‌పై చేసిన దాడులతో ప్రారంభమైన ఉద్రిక్తతలు, సౌదీ అరేబియా, ఖతార్ జోక్యంతో తాత్కాలికంగా ఆగినప్పటికీ, తాజా కాల్పులతో మళ్లీ భగ్గమన్నాయి. ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే అఫ్గాన్ సైన్యం తమపై దాడి చేసిందని పాకిస్థాన్ సైన్యం ఆరోపిస్తోంది. అయితే అఫ్గాన్ సైన్యం, తెహ్రీక్%-%ఇ%-%తాలిబాన్ ఉగ్రవాదులు కలిసి పాకిస్థాన్ భూభాగంలోని సైనిక పోస్టులపై కాల్పులు జరిపారని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని నాలుగు ప్రాంతాలపై అఫ్గాన్ బలగాలు దాడులు చేసినట్లు పాక్ పేర్కొంది. తమ సైన్యం వీటన్నింటినీ విజయవంతంగా తిప్పికొట్టిందని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అఫ్గాన్ తాలిబన్, తెహ్రీక్%-%ఇ%-%తాలిబాన్ ఉగ్రవాదులు పౌర నివాసాలపై దాడులకు తెగబడినట్లు వెల్లడించింది. ఇరుదేశాల మధ్య ఉన్న పాక్%-%అఫ్గాన్ స్నేహ ద్వారాన్ని కూడా మిగతా 2లో..



# తెలంగాణ రైజింగ్ విజన్-2047

- నినాదంతో ముందుకు రాష్ట్ర ప్రభుత్వం
- సిటిజన్ సర్వేకు శ్రీకారం చుట్టిన సర్కార్
- పౌరులు భాగస్వాములు అయ్యేలా చర్యలు
- అక్టోబర్ 25వరకు కొనసాగనున్న సర్వే

హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తెలంగాణ రైజింగ్ నినాదంతో ముందుకు సాగుతోంది. అయితే రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' పేరుతో ఒక డాక్యుమెంట్ రూపొందిస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తోంది. డాక్యుమెంట్ తయారీలో రాష్ట్ర పౌరులు భాగస్వాములు అయ్యేలా సిటిజన్ సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ సర్వే అక్టోబర్ 25 వరకు కొనసాగుతుందని పౌరులందరూ ఇందులో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం మంగళవారం (అక్టోబర్ 14న) సర్క్యులర్ జారీ చేసింది. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేకు సంబంధించిన లింక్‌ను, క్యూఆర్ కోడ్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని సీఎస్ కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పౌరులంతా వెబ్‌సైట్ ద్వారా సర్వేలో పాల్గొనాలని సీఎస్ సూచించారు.తెలంగాణ 2047 నాటికి ఎలా ఉండాలని పౌరులు కోరుకుంటున్నారు. అందుకోసం ఏంచేయాలి, ఎలాంటి విధానాలు మిగతా 2లో..

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

కాంతమ్మకు నివాళులు అర్పించిన సీఎం

ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15,(ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బుధవారం పరామర్శించారు. దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా కాజీపేట ప్రశాంత్ నగర్ సమీపంలోని పిజిఆర్ గార్డెన్ లో మాతృ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, మిగతా 2లో..

## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

అక్టోబర్ 17న అకౌంట్లోకి డబ్బులు

హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికులకు అక్టోబర్ 17న దీపావళి బోనస్ అందనుంది. పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డు గా పిలిచే ఈ బోనస్ కింద ఈ ఏడాది 1.03లక్షల చొప్పున చెల్లించేలా బొగ్గు సంస్థల యాజమాన్యాలు అంగీకరించాయి. కోల్ ఇండియా కింద ఉన్న అన్ని సంస్థలూ బోనస్ మిగతా 12లో..

## జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

ఖరారు చేసిన బీజేపీ అదిష్టానం

హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా మిగతా 12లో..



# బీసీ ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కేటీఆర్



హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. మిగతా 2లో..

## పదేళ్ల అభివృద్ధికి.. రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

- జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్‌లో పాల్గొన్న కేటీఆర్
- జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కేటీఆర్
- జూబ్లీహిల్‌లో నామినేషన్ వేసిన మాగంటి సునీత
- కేటీఆర్, తలసాని తదితరుల హాజరు

హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు. ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన మిగతా 2లో..

## అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉపయోగం

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

బెంగళూరు, అక్టోబర్15(ప్రజాజ్యోతి): అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా మిగతా 12లో..

## హిందీ సినిమాలు, పాటలు, హోర్డింగ్స్‌పై నిషేధం

తమిళనాడులో సర్కార్ సంచలన నిర్ణయం

చెన్నై,అక్టోబర్15(ప్రజాజ్యోతి): తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం, హిందీ భాషపై నిషేధం విధించే చట్టాన్ని సభలో ప్రవేశపెట్టనుంది. ఈ బిల్ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా హిందీలో హోర్డింగ్స్ , బోర్డులు, సినిమాలు, పాటలు, పబ్లిక్ ఈవెంట్‌లలో మిగతా 12లో..

# ప్రతీ విద్యార్థి స్కూల్లో ఉండాలి

## బయటకు పంపితే కఠిన చర్యలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. బెస్ట్ అవైలబుల్ స్కీంపై సమీక్ష



హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక సమీక్ష నిర్వహించారు. స్కీం పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన స్కూల్స్ విద్యార్థులను బయటకు పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హెచ్చరించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపై ఆధారపడితే అది ప్రముఖ పాఠశాల ఏ విధంగా అవుతుంది?అని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని డిప్యూటీ సీఎం మిగతా 12లో..

# సంపాదకీయం

## అఫ్గాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ధి చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

# పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

తాలిబన్లు ధ్వంసం చేశారని ఆరోపించింది. దాడులకు తమ దళాలు సమర్థవంతంగా ప్రతిస్పందించాయని, తాలిబన్ బలగాల ట్యాంకులు, సైనిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ సైన్యం ప్రకటించింది. ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం ప్రాంతంలో కూడా కాల్పులు కొనసాగుతున్నాయని పాక్ తెలిపింది. ఈ దాడుల్లో కనీసం ఎనిమిది మంది పాక్ భద్రతా సిబ్బంది మృతి చెందగా, మరో పది మందికి పైగా పౌరులు గాయపడ్డారు.

తమ ప్రతీకార దాడుల్లో అఫ్గాన్ బలగాలకు భారీ నష్టం కలిగించామని పాక్ సైన్యం పేర్కొంది. తాలిబన్ ట్యాంకులు ఆరు, సైనిక పోస్టులు ఎనిమిది ధ్వంసమయ్యాయని, దాదాపు 40 మందికి పైగా తాలిబన్, ఫైటర్లు మృతి చెందారని వివరించింది. శిక్షణ కేంద్రాన్ని కూడా తామే లక్ష్యంగా చేసుకుని పేల్చివేశామని తెలిపింది. ప్రస్తుతానికి సరిహద్దు ప్రాంతాలను హై అలర్ట్‌లో ఉంచినట్లు వెల్లడించింది. తమ భూభాగంపై ఎటువంటి దురాక్రమణ చర్యలు జరిగితే తగిన రీతిలో ప్రతిస్పందిస్తామని పాక్ హెచ్చరించింది. ఇక అఫ్గానిస్థాన్ కూడా ఈ ఘర్షణలను ధ్రువీకరించింది. పాక్ సైన్యం కాందహార్ ప్రావిన్స్‌లోని స్పిన్ బొల్డాక్ ప్రాంతంపై భారీ దాడులు జరిపిందని తాలిబన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ ఘర్షణల్లో 12 మంది పౌరులు మృతి చెందగా, వందమందికి పైగా గాయపడ్డారని తెలిపారు. తమ దాడుల్లో పాక్ సైనిక పోస్టులు ధ్వంసమయ్యాయని, పాక్ దళాలకు చెందిన ఆయుధాలు, ట్యాంకులు స్వాధీనం చేసుకున్నామని ముజాహిద్ పేర్కొన్నారు.అయితే ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను నివారించేందుకు మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమని జమైత్ ఉలేమా%-%ఇ%-%ఇస్లాం (ఫజ్ల్) పార్టీ ప్రకటించింది. గతంలో పాక్%-%అఫ్గాన్ వివాదాలను సద్దుమణగడానికి తాము సహకరించామని, మళ్లీ ఇరుపక్షాలతో చర్చలు జరుపుతున్నట్లు చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహమాన్ తెలిపారు. ఇరుదేశాలు సంయమనం పాటించాలని ఆయన సూచించారు. అక్టోబర్ 12న పాకిస్థాన్ - అఫ్గానిస్థాన్ బలగాల మధ్య జరిగిన ఘర్షణలో పాక్ సైనికులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఖైబర్-పఖ్తుంక్వా, బలూచిస్థాన్ సరిహద్దుల్లో ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో 58 మంది పాకిస్థాన్ సైనికులు మరణించినట్టు అఫ్గానిస్థాన్ అధికారులు పేర్కొన్నారు. 25 పాక్ ఆర్మీ పోస్ట్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడించారు. ఖతార్, సౌదీ అరేబియా విజ్ఞప్తులతో శనివారం అర్ధరాత్రి ఆపరేషన్‌ను ఆపరేషన్‌ను నిలిపివేసినట్లు తెలిపారు. పాకిస్థాన్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని అంగూర్, అడ్డా, బాజార్, కుర్రం, దిర్, చిత్రాల్, బలోచిస్థాన్‌లోని బారంచా పోస్టులపై అఫ్గాన్ విరుచుకుపడింది. డ్యూరాండ్ లైన్ వెంట జరిగిన ఈ దాడుల్లో 20 పాకిస్థాన్ అవుట్ పోస్టులు ధ్వంసమయ్యాయి. పలు ఆయుధాలను, యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. గత గురువారం తమ దేశంపై పాకిస్థాన్ జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్యకు పాల్పడ్డామని అఫ్గాన్ రక్షణశాఖ వెల్లడించింది. పాక్ తప్ప, పొరుగుదేశాలన్నీ తమతో సంతోషంగానే ఉన్నాయని అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ ఉద్రిక్తతలపై స్పందించారు. తమకు ఎవరితోనూ గొడవలు అక్కర్లేదని, అఫ్గాన్‌లో శాంతి ఉందని పేర్కొన్నారు. పాక్ మాత్రమే మా పొరుగుదేశం కాదని, మరో ఐదు దేశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అవన్నీ తమతో సంతోషంగానే ఉన్నాయన్నారు. ఈ క్రమంలోనే అఫ్గాన్‌తో ఉన్న అన్ని సంబంధాలను నిలిపివేస్తున్నట్లు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

పోరిక బలరాం నాయక్, రఘువీర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు,



యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, ఇతర ప్రముఖులు హాజరు కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. హెలికాప్టర్ లో హైదరాబాద్ నుండి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగారు. దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు హెలికాప్టర్ ద్వారా ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, యశస్విని రెడ్డి, కే ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి రోడ్డు మార్గంలో పీజీఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ట్స్ కళాశాల మైదానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు.

వరంగల్ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి హెలికాప్టర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి బయలుదేరారు. హెలిపాడ్ వద్ద మంత్రులు అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

# బీసీ ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బ్జడెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్÷-లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము.

# పదేళ్ల అభివృద్ధికి.. రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

మొదటిపేజీ తరువాయి..

యువతి యువకులు ఎదురు చూస్తున్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని.. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని.. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నారన్నారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్ అన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉందని.. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ గారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్-2047

మొదటిపేజీ తరువాయి..

అవసరమో వారి ఆలోచనలు, సూచనలను సర్వేలో పొందుపరచాలి. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వృద్ధిని 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడంలో భాగంగా ఉద్యోగాల కల్పించడానికి నిర్వహించాల్సిన కోర్సులు, ఔత్సాహిక స్టార్టప్‌లకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు, ప్రభుత్వం చేపట్టాల్సిన సంస్కరణలు, చర్యలు. స్థానిక సంస్థల బలోపేతానికి అవసరమైన నిధులు, అధికారాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు . రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన ఆవిష్కరణలకు అవకాశాలు. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రణాళికలు. రాష్ట్రంలో ప్రతి మండలానికో ఆసుపత్రి, సంచార వాహనాలు, టెలి మెడికల్ ట్రీట్మెంట్, పారిశుద్ధ్యం, తక్కువ ధరలకు మెడిసిన్, ఆరోగ్య బీమా, సంబంధిత అంశాలు . ఏఐ, రోబోటిక్స్, ఐటీఐలో నైపుణ్య ఆధారిత కోర్సులు, అంతర్జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంటుపై ఫోకస్ , పౌర సేవలను ఒకే పోర్టల్ కిందకు తీసుకురావడంపై ప్రణాళిక. ఫార్మా, బయో సైన్స్, అంతరిక్షం, రక్షణ రంగాల్లో అభివృద్ధికి ప్రణాళికలు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మారుమూల ప్రాంతాల్లో అధునాతన సేవల విస్తరణ లక్ష్యంగా ముందుకు సాగుతుంది.

## ఉరితీతా..! ప్రాణాంతక ఇంజక్షనా?

మొదటిపేజీ తరువాయి..

మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింద్.

## బీహార్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవండి

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. అక్కడ అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారంనాడు సంభాషించారు. 'ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ది చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీవికా యోజన' పథకంలో లబ్దిదారుగా ఉన్న పూర్ణియాకు చెందిన బీజేపీ కార్యకర్త మేఘా దేవితో మోదీ మాట్లాడుతూ, మహిళా లబ్దిదారులను కలుసుకుని ప్రభుత్వ పథకాలతో వారికి ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని సూచించారు.



దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ది చే కూ రు తుం దో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. స్థానిక మహిళా గ్రూపులను కలుసుకుని వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు. ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు. ఉమెన్ ఎంప్÷-లాయిమెంట్ స్కీమ్ ద్వారా బీహార్‌లోని 1.2 కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూర్చామని చెప్పారు. కేంద్రం, నితీష్ కుమార్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న పథకాల లబ్దిదారుల జాబితాను తయారు చేసుకోవాలని, సంక్షేమ పథకాల సక్సెస్ స్టోరీలతో కూడిన వీడియోలను తమతమ ఏరియాల్లోని కుటుంబాలకు షేర్ చేయాలని దిశానిర్దేశర చేశారు. ఓటింగ్‌ను పండుగలా జరుపుకోవాలని, కమ్యూనిటీ స్ఫూర్తిని పటిష్టం చేసేందుకు బూత్ టీమ్‌లు లంచ్ షేర్ చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీ హయాంలోని ఆటవిక రాజ్యంలో ఎన్నో అకృత్యాలు జరిగాయని, అప్పటి తప్పిదాల పాలన, ప్రస్తుత అభివృద్ధి పాలనకు మధ్య తేడాను యువతకు తెలియజేసే ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 'బూత్ పటిష్టంగా ఉంటే విజయం మరింత పటిష్టంగా ఉంటుంది' అంటూ కార్యకర్తలను మోదీ ఉత్సాహపరిచారు.

## ఈనెల 17న దంతన్ పల్లిలో కుమరం సూరు 28వ వర్ధంతి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా - వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) :** ఈ నెల 17న ఉట్నూర్ మం డలం కొలాంగూడ దంతన్ పల్లి గ్రామంలో అమరజీవి కీ.శే. కుం రం సూరు 28 వ వర్ధంతి వేడు కలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ట్రైనీ కలెక్టర్ సలోని, కమిటి సభ్యు లతో కలిసి వాల్ పోస్టర్ ను ఆ విష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో పాటు కొడప సోనేరావు , ఆది మ గిరిజన కొలం సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కుమ్ర రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కుమ్రా జలపతి రావ్ కొలాం సంఘం మండల అధ్యక్షులు, మడావి భీంరావ్ కొలం సంఘం నాయ కులు, నక్క రాందాస్ మాదిగ జేసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, తది తరులు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సమర్థవంతంగా ఎదుర్కోవాలి

- సంఘటితంగా జడ్పీ పీఠంను కైవసం చేసుకోవాలి
- మాజీ ఎంపీ సోయం బాపూరావు






**ఇచ్చోడ రూరల్, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల ను కార్యకర్తలు, నాయకులు స మిష్టిగా, సమర్థవంతంగా ఎదు ర్కోవాలని, జెడ్పి పీఠం కైవసం చేసుకునే లక్ష్యంగా ముందుకు సాగాలని మాజీ పార్లమెంటు సభ్యులు, రాజ్ గోండ్ సేవాస మితి రాష్ట్ర అధ్యక్షులుసోయం బాపూరావు పిలుపు నిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ లో బుదవారం నిర్వహించిన సం ఘటన్ శ్రీజన్ అభియాన్ కా ర్యక్రమంలో మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అ ధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మా నికి ముఖ్య అతిధులుగా రాజ సింగ్, బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి, లు హాజరై ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుల నియామకానికి దర ఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు మాట్లా డుతూ డిసిసి అధ్యక్షుల నియామకం చాలాక్షుణ్ణంగా, పరదర్శకంగా సాగుతుందన్నారు. సరైన నాయకున్ని ఎన్నుకొని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని నియమించా లన్నారు. రాబోయే గ్రామ, మం డల స్థాయి ఎన్నికల్లో పార్టీ కా ర్యకర్తలు సైనికుల్లా పని చేసి జెడ్పి సిటును కైవసం చేసుకో వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్లే రాథోడ్ బాపూరావు, ఆదిలా బాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేం దర్, డిసిసీబీ చేర్మెన్ భోజ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ గ్రామవాసికి జాతీయ స్థాయి యోగ రిఫరీ అవార్డు.....




**జన్నారం, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :** జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ జాతీయస్థాయి యోగా రిఫరీ అవార్డు అందుకున్నారు. శ్రీ గణపతి సచ్చితానంద ఆశ్రమం మైసూర్ వేదికగా అక్టోబర్ 9 నుండి 12 వరకు, కర్ణాటక స్టేట్ అమెచ్యూర్ యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి 50వ గోల్డెన్ జూబ్లీ సీనియర్ నేషనల్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్‌లో భాగంగా తెలంగాణ నుండి నేషనల్ యోగ రిఫరీగా అశేష సేవలు అందిస్తున్నందుకు గాను మంచిర్యాల్ జిల్లా జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్‌కి యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ అభినవ్ జోషి, వైస్ ప్రెసిడెంట్ జాల మనోహర్ మరియు ఇందు అగర్వాల్‌ల చేతుల మీదుగా సన్మానం, మెమెంటో, ప్రశంసా పత్రం అందుకున్నారు. అవార్డ్ అందుకున్న వినోద్ కుమార్ ను మండల వాసులు అభినందించారు.

## నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకో బజార్ కార్యక్రమం

- మంచిర్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.క. జై కిషన్ ఓజా




**మంచిర్యాల, 15, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** నేడు మంచిర్యాల డిగ్రీ కళాశాల వేదికగా "క్యాంపస్ ఎకో బజార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.క. జై కిషన్ ఓజా, కో ఆర్డినేటర్ జాడి మహేష్ కుమార్ లు భుధవారం తెలిపారు. భారత పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ హర్యాన విద్యా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 16. గురువారం ఉదయం 10 గంటలకు మంచిర్యాల డిగ్రీ కళాశాల వేదికగా "క్యాంపస్ ఎకో బజార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాస్, ప్రభుత్వ పర్యావరణ "వాల్టా" చట్టం అథారిటీ రాష్ట్ర సభ్యుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ముఖ్య అతిథులుగా, పలువురు పర్యావరణ కార్యకర్తలు పాల్గొంటారని, కావున జిల్లాలోని స్థానిక డిగ్రీ కళాశాలల విద్యార్థులు ,జిల్లా ప్రజలు ఈ ప్రదర్శన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వీడిన మిస్టరీ

- తండ్రిని హత్య చేసిన కుమారుడు అరెస్టు
- జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం మైనర్ నిందితుడిపై కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో వేగవంతమైన దర్యాప్తు







**నిర్మల్, అక్టోబర్ 15(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని తానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్వి గ్రామ శివారులో తండ్రిని హత్య చేసి మృతదేహాన్ని దాచిన ఘోర ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారి డా. జి. జానకి షర్మిల, ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించడంతో, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేసి జువైనల్ ను పట్టుకున్నారు. గత కొంత కాలంగా కుటుంబ విషయాలలో తండ్రి మందలింపులు, చదువులో విఫలం కావడం వల్ల మనస్థాపానికి గురై, తన తండ్రి వన్నెవడ్ లక్ష్మణ్‌ను గత ఆగస్టు 31న రాత్రి చేనులో గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ విషయంపై ఆ బాలుడు తన తండ్రిని చంపింది నేనే అని పోలీసు సమక్షంలో నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ పంచనామా ప్రక్రియను జి.మల్లేష్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్, తానూర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పంచులుగా మొగిలి గ్రామానికి చెందిన శ్రీ పంచలింగ్ సాయినాథ్ మరియు శ్రీ ముకొలు దర్శన్ హాజరయ్యారు. తానూర్ పోలీసు స్టేషన్ వారు ఈ కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడు మైనర్ కావున, చైల్డ్ జస్టిస్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. **ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..** ఈ ఘటన చాలా బాధాకరమైనది. కుటుంబ విభేదాలు, చదువులో ఒత్తిడి వంటి అంశాలు తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉంది. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు వారి పిల్లలకు మంచి చెడులు నేర్పాలి. పిల్లల మానసిక స్థితిని గమనిస్తూ, వారికి సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యత. అని తెలిపారు. పిల్లలు మైనర్ అయినా, చట్టం ముందు ప్రతి నేరం తీవ్రంగా పరిగణించబడుతుంది. 'జువెనైల్ జస్టిస్ యాక్ట్, 2015' ప్రకారం, మైనర్ నిందితులపై కూడా న్యాయపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ చట్టం పిల్లల సంరక్షణతో పాటు, నేర నిరోధం లక్ష్యంగా పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు జరిపి త్వరగా జువైనల్ ను పట్టుకోవడంలో కృషి చేసిన భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ,ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, ఎస్ఐలు అశోక్ , పెర్సిస్, నరేష్,జుబేర్ మరియు కానిస్టేబుల్లు చౌహాన్ కృష్ణ, శ్రావణ్ లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

## రణదివ్యా నగర్‌లో కమ్యూ నిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 60 ద్విచక్ర వాహనాలు, 32 ఆటోలు,2 ట్రాక్టర్స్ స్వాధీనం
- అక్రమంగా అమ్ముతున్న 16 లీటర్ల మద్యం స్వాధీనం
- గంజాయి, మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన
- ఎలాంటి అసాంఘిక కార్యక లాపాల నిర్వహణ చట్టరీత్యా నేరం
- వాహనదారులు ట్రాఫిక్ నియ మ నిబంధనలు పాటించాలి
- ప్రజల సంరక్షణ, భద్రత కై క మ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వా హణ
- సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ
- 100 మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి తనిఖీ లు
- నార్కోటిక్ డాగ్ రొమతో గంజాయిపై తనిఖీ
- ఆదిలాబాద్ డిఎస్పీఎల్.జీవన్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) :** ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమం గా నిర్వహించడానికి కమ్యూ నిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జ రుగుతుందని ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపా రు. ఉదయం ఐదు గంటల నుండి 100 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 31 ఆటో లు, రెండు ట్రాక్టర్స్ తాత్కాలి కంగా స్వాధీనం చేసుకున్నారు నార్కోటిక్ డాగ్ రోమా సహా యంతో గంజాయి కై తనిఖీ చేయడం జరిగిందని తెలి పారు. 16 లీటర్ల మద్యం స్వా ధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్ర జలతో మాట్లాడుతూ గంజా యి, మాదక ద్రవ్యాలకు దూరం గా ఉండాలని సూచించారు. ఎ లాంటి అసాంఘిక కార్య కలా పాలు నిర్వహించకుండా ఉం డాలని సూచించారు. ఇదివరకే నమోదైన రౌడీషీట్లు, సస్పెక్ట్ షీ ట్లను పరిశీలించడం జరుగు తుందని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనని వారిపై ఒక సంవత్సరం పాటు పరిశీలించి రౌడీ షీట్లను, సస్పె క్ట్ షీట్లను ఎత్తివేయడం జరుగు తుందని తెలిపారు. ప్రజలు యువత వాహనాలలో ప్రయా ణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించా లని సూచించారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావ రణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చూసుకో వాలని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత ను తెలియజేస్తూ వాటి ఏర్పా టుకు కృషి చేయాలని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహ రిస్తూ ఉండాలని, ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈ వి టీజింగ్, మహిళలను వేధిం చడం లాంటివి నిర్వహించ కూ డదని, గంజాయి మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, కర్ర స్వామి, ఎస్ఐలు వి విష్ణువర్ధ న్, డి రాధిక, మహేందర్, రాకే ష్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## పోలీసులు ఆధ్వర్యంలో...... మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ

- యువతకు ఆహ్వానం - మొదటి విడత 5 మండలాల యువతకు
- ఈ నెల 18 వరకు వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలి
- వాహన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు
- నార్నూర్, గాదిగూడ, బజార్ హత్నూర్, సిరికొండ, బీంపూర్ మండలాల యువతకు మొద టి విడతలో సదవకాశం
- ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ మెమో లేదా అడ్రస్ ప్రూఫ్ జిరాక్స్‌లను పోలీస్ స్టేషన్‌లో అందజేయాలి
- ఆన్ లైన్‌లో లేదా మీసేవ సెంటర్లలో రుసుములు చెల్లించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలో నిరుపేద యువతీ, యువకులు, ప్రజలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహన నియమ నిబంధనలు పాటించడానికి ప్రత్యేకంగా జి ల్లా పోలీసు యంత్రాంగం తర పున మొదటి విడత 5 మండ లాలలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభి స్తున్నారు. ఈ సందర్భంగా 5 మండలాలు నార్నూర్, గాది గూడ, బజార్ హత్నూర్, సిరి కొండ, బీంపూర్‌లలో యువత, ప్రజలు తమ యొక్క ఆధా ర్ కార్డు, అడ్రస్ ప్రూఫ్ లేదా టె న్త్ క్లాస్ మెమో జిరాక్సులను సంబంధిత పోలీసు స్టేషన్ లలో అందజేసి రిజిస్ట్రేషన్ చేసు కోవాలని సూచించారు. వీరూ మొదటగా ఆన్ లైన్ లో లేదా మీసేవ కేంద్రాల్లో లర్నింగ్ లైసె న్స్ కై 600 రూపాయల రుసు ము చెల్లించవలసి ఉంటుంద ని, తదుపరి లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తర్వాత నెల రోజుల నుండి ఆరు నెలల లో పు పర్మినెంట్ లైసెన్స్ కొరకు 1200 రూపాయల రుసుము ను ప్రభుత్వానికి చెల్లించవల సిఉంటుందని తెలియజేశారు. ఈ మెగా డ్రైవింగ్ లైసెన్స్ మే ళాను ప్రజలు, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకో వాల్సిందిగా తెలిపారు. ఈనెల 18వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జ రుగుతుందని తెలిపారు. యు వత ప్రజలు వాహన నియమ నిబంధనలు పాటించాలని, ప్ర మాదాలకు గురి కాకుండా లైసె న్సులు నియమాలు ఉపయోగ పడతాయని సూచించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ వద్దు

- మంచి ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) :** బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని వారు మంచిగా చదువుకొని ఉన్నతులుగా అయ్యేం దుకు యజమాన్యాలు కృషి చేయాలని, వారికి మంచి నాణ్యమైన విద్య అందించా లని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ యజమా నులతో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్‌లు శ్యామలా దేవి, రాజే శ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోనిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏడు విద్యా సంస్థల్లో 1123 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్నా రని, సి. రాంరెడ్డి మెమోరియల్ హై స్కూల్ రవీంద్రనగర్, కృష్ణవేణి హైస్కూల్ మావల, న్యూ ప్రగ తి విద్యాలయం ఇంగ్లీష్ మీడి యం, ఆదిలాబాద్, సరస్వతి జ్ఞాన విద్యాలయం, శ్రీ పూలాజీ బాబా స్కూల్ ఉట్నూర్, సేంట్ పౌల్స్ హై స్కూల్ ఉట్నూర్, ప్రగతి పాఠశాల ఇచ్చోడ లలో మొత్తం 1123 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నారని, విద్యా ర్థులను తక్షణమే పాఠశాలల్లో చేర్చుకోవాలని, సంబంధి తయజమాను లకు సూచించారు. ఏమైన సమస్యలు ఉం టే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం మధ్యలో ఉన్నారని (అకడమిక్ ఇయర్ నష్టపో కుండా) వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెరుగైన ఫలితాలు వచ్చేలా విద్యను అందించాలని అన్నారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాల నుండి బకాయిలు రావ డం లేదని, పలు ఇబ్బందులు పడుతున్నామని ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, త్వరలో ప్రభుత్వం 40 శాతం బకాయిలు విడుదల చేయడం జరుగుతుందనీ, మిగితా మా ర్చి లోగా విడుదల చేస్తారని అన్నారు.

యాజమాన్యాల సమస్యలు, పెండింగ్ బకాయి లు ప్రభుత్వానికి నివేదిక పం పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠ శాల యజమానులు అంగీక రించి విద్యార్థులను పాఠశాలలకు అనుమతిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత, అంబాజి, ఎంఈఓలు, పా ఠశాల యజమానులు, తదితరులు ఉన్నారు.

## డా. ఏపిజె అబ్దుల్ కలామ్ జీవితం ఆదర్శనీయం





**నిర్మల్, అక్టోబర్ 15(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్ గామ్ చౌరస్తా వద్ద డా. ఏపిజె అబ్దుల్ కలామ్ ఎద్యుకేషనల్ మరియు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి డా. ఏ పి జె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ స్వర్గీయ ఏపిజె అబ్దుల్ కలామ్ భారత దేశానికి నిస్వార్థ సేవ చేశారని ఏ.పీ.జే అబ్దుల్ కలామ్ క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేశారు. విద్యార్థుల పట్ల వారు చూపిన ఆసక్తితో ఈ రోజు అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ఏపీజే అబ్దుల్ కలామ్ నిస్వార్థ సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న తో సత్కరించింది. ఏ.పీ.జే అబ్దుల్ కలామ్ జయంతి మరియు వర్ధంతి ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని మరియు నిర్మల్ మున్సిపాలిటీ ద్వారా ఈద్ గామ్ చౌరస్తా వద్ద ఏ పి జె అబ్దుల్ కలామ్ కాంస్య విగ్రహం తో పాటు వారు కనిపెట్టిన మిస్సయిల్ నమూనా ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఏపిజె అబ్దుల్ కలామ్ రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చారన్నారు. భారత దేశాన్ని క్షిపణి మరియు అణు శక్తి రంగంలో ప్రపంచ దేశాలు గుర్తించే విధంగా చేశారని గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ అజహరుద్దీన్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ మసూద్, షేఖ్ ఖలీల్, రయాస్ ఉద్దీన్, అబ్దుల్ వాజీద్, జరీఫ్, మొహసిఫ్, రహీమ్, అసద్, తాజీమ్, తన్వీర్, కలామ్ గుణం యూత్ మరియు వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ శిక్షణకు అధిక సంఖ్యలో పాల్గొనాలి





**వాంకిడి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలం సరిహద్దు రాష్ట్రం లోని చంద్రపూర్ జిల్లాలో ధర్మ చక్ర పరివర్తన దివస్ని పురస్కరించుకొని ఈనెల 16 నుండి నిర్వహించే రాష్ట్రస్థాయి సమతా సైనికు దళ్ శిక్షణ శిబిరంలో జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని, అదేవిధంగా ఇక్కడ నిర్వహించే జాతీయస్థాయి బౌద్ధుల జాతరను విజయవంతం చేయాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు పిలుపునిచ్చారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమాజ సేవలో భాగంగా సమత సైనిక్ దళ్ లో చేరడానికి వాంకిడి మండలం నుండి ఈశ్వర్, గులాబ్ జాడే, విట్టల్ గులాబ్ జాడే ,ఆదర్శ్ గంగాధర్ చిన్నార్కర్ , దీక్ష విలాస్ కొబ్రగడేలను చంద్రపూర్ లో నిర్వహించే సమతా సైనిక్ దళ్ శిక్షణ శిబిరానికి పంపినట్లు వార్తలు తెలిపారు అయిదుగురు విద్యార్థులను అందజేసినట్లు వారు తెలిపారు అదేవిధంగా జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన బౌద్ధ బాంధవులు తమ గ్రామం నుండి సమతా సైనిక్ దళ్ సైనికులను సిద్ధం చేయడానికి శిక్షణ శిబిరంలోకి చేర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే కార్యదర్శి రోషన్, నాయకులు శ్యామ్ రావు లహుజీ దుర్గే,దీపక్, ప్రశాంత్, రమేష్, విఠల్, నాగసేన్, చింటూ, అరుణ్, నూతన్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం, దాదాసాహెబ్ గైక్వాడ్‌ల జయంతి వేడుకలు

- అతిరథ మహారథులకు జయంతి నివాళి
- మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి



**వాంకిడి, అక్టోబర్15(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలం బహుజన నేత దాదాసాహెబ్ గైక్వాడ్ 123 వ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. బౌద్ధ సం ఘం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఇద్దరు మహనీయులకు పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్ కార్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం సేవలను దేశము ఎన్నటికీ మరువలేనిదని అదే విధంగా బహుజన నాయకుడు అంబేద్కర్ సహచరుడు కర్మవీర్ దాదాసాహెబ్ ఆయన జీవితమంతా అణగారిన వర్గాల గౌరవం కోసం, మానవ సమానత్వం కోసం, విద్య మరియు హక్కుల కోసం సాగిన నిరంతర పోరాట గాథ అని ఆయన పేర్కొన్నారు. 10 ఏళ్ళు ఎంపీ గాను 8 ఏళ్ల రాజ్య సభ సభ్యులు గాను కొనసాగి నిరంతరం నిరుపేదల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే కార్యదర్శి రోషన్, నాయకులు శ్యామ్ రావు లహుజీ దుర్గే,దీపక్, ప్రశాంత్, రమేష్, విఠల్, నాగసేన్, చింటూ, అరుణ్, నూతన్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్







**గద్వాల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.పునరావాస కేంద్రంలో అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబడుతున్నందున,గ్రామ ప్రజలు ఇక్కడికి వచ్చి ఇళ్లు నిర్మించి జీవితం కొనసాగించాలని కలెక్టర్ అన్నారు.బుధవారం ధరూర్ మండలంలో ర్యాలంపాడు పునరావాస కేంద్రంలోని సదుపాయాలు కల్పించే అంశమై జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి గ్రామస్తులు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ర్యాలంపాడు గ్రామ ప్రజలు తమ భూములను అందజేయడం వలన,జిల్లాలో 1,80,000 ఎకరాలకు సాగునీరు అందించే 4 టీఎంసీ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు.భూములు కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వాటిని పునరాసవ కేంద్రాలలో అందజేస్తోందని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం రోడ్లు, త్రాగునీరు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాము,గ్రామ పంచాయతీ భవనాలు,సబ్ సెంటర్లు, అంగన్వాడి కేంద్రాలు,దేవాలయాలు,చర్చిలు లాంటి అన్ని అవసరాలను లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని చెప్పారు.ప్రతి ప్లాన్‌కి అనుగుణంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.భూసేకరణలో 67 ఎకరాల 28 గుంటలు భూమిలో మొత్తం 823 ప్లాట్లను ఏర్పాటు చేయగా,ఇప్పటికే 695 ప్లాట్లును భూ నిర్వాసితులకు మంజూరు చేయడం జరిగిందని,సమస్యలు ఉన్న 5 ప్లాట్లను ఖాళీ ఉన్న ప్లాట్లలో మళ్లీ అందించడం జరుగుతుందని తెలిపారు.78 ప్లాట్లలో నీరు నిలుస్తున్నందున,మట్టితో భర్తీ చేసే వాటిని లెవెల్ చేస్తామని తెలిపారు.అనుకూలంగా లేని మరో 14 ప్లాట్లను కూడా ఖాళీ ప్లాట్లలో మంజూరు చేయడం జరుగుతుందని,లేదా వాటికి సంబంధించిన నూతన భూసేకరణ కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యుత్ సమస్యలు, త్రాగునీరు,రోడ్లు,డ్రైనేజీలు లింక్ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామానికి స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరుగుతుందని,అలాగే పెండింగ్‌లో ఉన్న షిఫ్టింగ్ చార్జీలను వెంటనే చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ గ్రామంలో 250 పైగా ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని,మంజూరైన ప్రతి ఒక్కరు తమ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రతి సోమవారం వారి ఖాతాల్లో నిధులు జమ అవుతాయని,అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించబడతాయని తెలిపారు.అర్హులైన వారికి రెండో విడతలో లబ్ధి పొందేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలో ప్రభుత్వం ద్వారా అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని,లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తమ ఇళ్లు నిర్మాణాలను పూర్తిచేసుకుని సంతోషంగా, సౌభాగ్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గద్వాల అభివృద్ధిలో ర్యాలంపాడు గ్రామం చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.రైతులు తమ స్వంత వ్యవసాయ భూములను త్యాగం చేయడం వలన,4 టీఎంసీ రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమై,దాని ద్వారా 1,80,000 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు.రైతుల త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని, వారికి తగిన గౌరవం,సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.గతంలో ముంపుకు గురైన ఆలూరు, చిన్నోనిపల్లి,నాగర్ దొడ్డి తదితర గ్రామాల్లో ఇప్పటికే అవసరమైన అన్ని రకాల సదుపాయాలు అందజేశామని తెలిపారు.ర్యాలంపాడు గ్రామానికి కూడా అదే విధంగా అన్ని వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ర్యాలంపాడు గ్రామంలో ఎక్కువ మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించి వారికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి కుటుంబం తమకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని,కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామాల్లో స్థిరంగా నివసించాలని సూచించారు.ఆర్ %డ% ఆర్ సెంటర్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ప్రజలకు పిలుపునిస్తూ,మీ సహకారంతోనే ఈ గ్రామం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి,అన్ని పనుల వివరాలు,ప్రగతి పనుల పురోగతి గురించి చర్చించారు.అనంతరం గ్రామ ప్రజలు తమ సమస్యల పట్ల జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేకు వినతి పత్రాలను అందజేయగా,వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ నరేందర్,నీటి పారుదలశాఖ ఈ.ఈ శ్రీనివాసులు,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ పై అవగాహన సదస్సు



**అడ్డాకుల. అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి )** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ పథకాలైన పిఎంఎల్ బి వై, పీఎం.జెడి.వై, పథకాలపై కందూరు ఎస్బిఐ మేనేజర్ సురేష్ బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. కందూరు గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిఎంజెడివై పథకానికి 20 రూపాయలు చెల్లిస్తే యాక్సిడెంట్ గా ఏమైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలు, పిఎంఎల్బీ వై పథకానికి 430 రూపాయలు చెల్లించడం ద్వారా ఏ కారణం చేత చనిపోయిన ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ కు 18 %జష్ట్రశీఃఖస్త్రబతీఎ% నుండి 50 సంవత్సరాల వరకు అర్హత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి కందూర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీహరి, రాములు, మద్దూరు సుధాకర్ రెడ్డి, రాములు, రమణ, స్థానిక మహిళా సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**గద్వాల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బుధవారం త్వరలో జరగబోయే కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట,వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్లు ను,ఆహ్వానం పత్రికను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ముందుగా ఈవో పురందర్ ఎమ్మెల్యేకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.21-10-2025 మంగళవారం కళ్యాణ మహోత్సవం,22-10-2025 బుధవారం రథోత్సవ మహోత్సవం,23-10-2025 గురువారం స్వామివారి పల్లకి సేవ ఉంటుందని ఈఓ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి.వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి.బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,మాజీ ఎంపీపీలు విజయ్ రాజారెడ్డి,మాజీ జడ్పిటిసి రాజశేఖర్,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, మాజీ ఆలయం కమిటీ డైరెక్టర్ అభిలాష్, నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్, వెంకన్న గౌడ్, వెంకటన్న, కురమన్న, భగవంతు, గోపి, అమరేష, వీరేష్, ఈవో పురేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుడి వలలో చిక్కిన అరుదైన చేప

- మనిషి వలే దంతాలు కలిగిన రూప్‌చంద్ చేప



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** మామిళ్ళ బాలస్వామి అనే మత్స్యకారుడు తన పొలం సమీపంలో ఉన్న సంగంబండ గ్రావిటీ కాలువలో చేపల వేట కోసం వేసినటువంటి వలకు ఎర్రటి రంగు ఉన్న అరుదైన చేప కనిపించడంతో మత్స్యకారుడు ఆశ్చర్యపోయాడు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణానికి చెందిన మామిళ్ళ బాలస్వామి మత్స్యకారుడు తన పొలం సమీపంలో ఉన్న సంగంబండ గ్రావిటీ కాలువలో వేసినటువంటి వలకు పిరానా చేపల జాతికి దగ్గరి సంబంధం ఉన్న మేప్ప చుట్టు ఎర్రటి రంగు ఉన్న రెడ్-బెల్లిడ్ పాకు లేదా రూప్‌చంద్ అనే చేప చిక్కుకోవడంతో మత్స్యకారులు ఆశ్చర్యపోయారు. ఈ చేప దక్షిణ అమెరికాలోని అమెజాన్ బేసిన్ ప్రాంతానికి చెందినది అని ఇది సర్వభక్షి కానీ,ఇది ఎక్కువగా మొక్కల ఆధారిత ఆహారాన్ని ఇష్టపడుతుంది. పండ్లు, కూరగాయలు,గింజలు వంటివి దీని ఆహారంలో ఉంటాయి. పిరానా జాతికి సంబంధం ఉన్న రెడ్-బెల్లిడ్ పాకు చేపకు నోట్లో మనిషికి వలె దంతాలు ఉండడంతో ఇతర చేపలకు ముప్పు కలిగించే అవకాశం ఉన్నందున, కొన్ని ప్రాంతాలలో జలాశయాలలో దీని పెంపకాన్ని నిషేధించారు. ఈ ప్రాంతంలో మేప్ప చుట్టు ఎర్రటి రంగు గల అరుదైన చేప కనిపించడంతో మత్స్యకార్లు.ప్రజలు ఆసక్తిగా గమనించారు.

## వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

- విద్యార్థులు గణితంపై శ్రద్ధ వహించి మంచి మార్కులు సాధించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి - డిఎస్పీ ఉద్యోగం సాధించిన గోర్ల సుమశ్రీ ని అభినంధించిన కలెక్టర్




**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమై పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను, అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు మంచి మార్కులు సాధించడం కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన గణిత పాఠ్యాంశాల పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణితంలో వెనకబడిన విద్యార్థులు మేరుగయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడం తో పాటుగా ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. వారం వారం నిర్వహించే పరీక్షల్లో విద్యార్థుల మెరుగుదల కనిపించాలని, బోధన ఇంకా మెరుగ్గా చేయాలని ఆదేశించారు. పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులకు అభినందన జిల్లా కేంద్రం లోని హరిజన వాడకు చెందిన పలువురు ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గ్రూప్ 1 పరీక్ష లో డిఎస్పీ గా ఎంపికైన గోర్ల సుమశ్రీ, ఎం బీ బీ ఎస్ లో సీట్ సాధించిన ఎం దివ్య, నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన జీ ఉదీప్ లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఉన్నంతంగా ఎదిగిన వారిని స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శికరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. గతేడాది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యారని అదేవిధంగా ఈ సారి కూడా ఫలితాలు ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను పాఠశాల తరపున శాలువా తో సన్మానించారు. కార్యక్రమం లో డి ఈ ఓ అబ్దుల్ ఘని, గంధం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నారాయణపేట డిపో మేనేజర్

- నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం కనిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా దామరగిద్ద మండలం మల్రెడ్డిపల్లి, లోకుర్తి, లింగారెడ్డిపల్లి ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి కనిపిస్తుంది విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని గత రెండు మూడు సార్లు డిపో మేనేజర్ కి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన ఏమాత్రం స్పందన లేకుండా వ్యవహరిస్తున్న పరిస్థితి మేము చూశాం అందులో భాగంగా ఈరోజు డిపో మేనేజర్ దగ్గరికి వెళితే మీ గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగా లేని కారణంగా బస్సు పంపడం లేదు అని చెప్పడం జరిగింది . తదనంతరం నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గరకు వెళ్లి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ సార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది,విద్యార్థులు బాధలు వారి యొక్క పరిస్థితి అక్కడ విన్నవించడం జరిగింది . ప్రతినెల బస్సు పాస్ చార్జీలు చెల్లిస్తున్నాం కానీ మా గ్రామాలకు బస్సు రావడం లేదు అదే విధంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కూడా గత మూడు రోజులుగా ఏ గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం సక్రమంగా నిర్వహించడం లేదు విద్యార్థులు ప్రతిరోజు కాలినడకతో లేదా ఆటో, మరి జీపుల లో ప్రైవేట్ వెకిల్స్ లలో రావడం జరుగుతుంది తక్షణమే డిపో మేనేజర్ పైన చర్య తీసుకొని విద్యార్థులకు ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా స్థానిక కలెక్టర్, మరియు ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే గారు విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చూడాలని కోరారు, లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణపేట డిపో ముందు భారీ ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది తక్షణమే విద్యార్థులకు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా బస్ సౌకర్యాలు కల్పించాలని విన్నవిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ అధ్యక్షులు భాను ప్రసాద్, ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి భీమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మహేష్, వెంకటేష్, విద్యార్థులు అనిల్, జగదీష్, వెంకటేష్, రమేష్, నరేష్, వీరితో పాటు 25 మంది హాజరు కావడం జరిగింది.

## డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?

- హాస్టల్స్ గవర్నమెంట్ ఉంటాయి వర్కర్లు డైలీవేజ్‌గా చేయాలి? - న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి
- కొండంత గొంతెమ్మ కోరికలు కోరుతాలేరు - సిఐటియు కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 15( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** డైలీ వేజ్ వర్కర్లు 34 రోజులపాటు వినూత్న కోణాల్లో నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వానికి వీళ్ళ సమస్యలు పట్టవా అని సిఐటియు నాయకులు ప్రశ్నించారు. బుధవారం 34 వ రోజు కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వారి శ్రీనివాసులు ఐటీడీఏ కార్యాలయం ముందు 72 గంటలు మహాధర్న చేపట్టిన డైలీ వేజ్ వర్కర్ల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ హాస్టల్స్ ఆశ్రమం పాఠశాలలు ప్రభుత్వ రంగంలో ఉంటాయి పని చేసేవారు మాత్రం డేలివేజ్ వర్కర్లుగా ఉండాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు వారు అడుగుతున్నది గొంతమ్మ కోరికలు కాదని న్యాయమైన డిమాండ్లు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని వారు పేర్కొన్నారు..రాష్ట్రవ్యాప్తంగా వర్కర్స్ సమ్మె చేయడం వలన విద్యార్థులే భోజనాలు వండుకోవడం విద్యార్థులే శుభ్రం చేసుకునే పరిస్థితి హాస్టల్లో కనిపిస్తుందని చదువుకు ఆటంకంగా మారిందని, మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు చదువుకు ఆటంకం కాకుండా ఉండాలంటే, వర్కర్లు చేస్తున్న సమ్మె విరమణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పృథ్వీరాజ్ పార్లమెంటు ఇంచార్జి యూసుఫ్ జిల్లా నాయకులు కళ్యాణం రవి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు సయ్యద్ తారా సింగ్ కార్యదర్శి శంకర్ నాయక్ , గిరిజన సంఘం జిల్లా నాయకులు శివ ప్రచండ, సిపిఐ తాలూకా కార్యదర్శి గోపాల్ డైలీ వెజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ సురేందర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వతాలు హెూం ప్రకాష్ భరత్ సురేష్ దామోదర్ వర్కర్లు తదితరులు ఉన్నారు.



## పశువు సంపద రక్షణకు విషపూరిత వ్యాధులపై అవగాహన

**– మండల వైద్యాధికారి డాక్టర్ దీపిక రెడ్డి**



**ఎల్కతుర్తి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వైద్య సిబ్బంది కలిసి గ్రామవాసుల పశువు సంపద రక్షణకు విషపూరిత వ్యాధులపై అవగాహన టీకా ప్రచారం సాగించింది దామెర గ్రామంలో బుధవారం నిర్వహించిన పశువుల గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారి డాక్టర్ దీపిక రెడ్డి ప్రారంభం చేశారు. ఆమె టీకా కార్యక్రమానికి అధికారికంగా దాఖలు చేశారు ఈ టీకాల ద్వారా పశువులలో జ్వరం, నోరు, కాళ్లపై బొబ్బలు మరియు ఇతర తీవ్రమైన సంక్లిష్టతలు రాకుండా చేయగలమని వివరించారు. డాక్టర్ దీపిక రెడ్డి మాట్లాడుతూ, గాలికుంటు అంటువ్యాధిని సమయానికి నిరోధించకపోతే పశువుల శరీర ఆరోగ్యం మరింత దెబ్బతింటుంది ఆర్థిక నష్టాలు పెరుగుతాయి అందుకే నిర్దిష్ట కాలానుగుణంగా టీకాలు వేయించడం అత్యవసరం అన్నది ముఖ్య బిందువుగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, గ్రామస్తులు పశు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ హుండీ లెక్కింపు



**కాళేశ్వరం, అక్టోబర్ 15 ప్రజాజ్యోతి :** పవిత్ర పుణ్యక్షేత్ర మైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ హుండీ ఆదాయం బుధవారం నాడు లెక్కించారు. నాలుగు నెల 12 రోజులకు గాను స్వామి వారి హుండీ ఆదాయం 31 లక్షల 64 వేల ఎనిమిది వందల యాభై నాలుగు రూపాయలు సమకూర్చినట్లు ఆలయ ఈవో ఎస్ మహేష్ తెలిపారు.ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఇన్స్పెక్టర్ నందనం కవిత. యూనియన్ బ్యాంక్ సిబ్బంది. దేవస్థాన సిబ్బంది. కరీంనగర్ శ్రీవల్లి సేవ ట్రస్ట్ సభ్యులు. నరసింహ సేవాసమితి సభ్యులు హైదరాబాద్, తదితరులు పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మ దశదిన కర్మలో చిత్రపటానికి నివాళి..



**పర్వతగిరి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** వర్ధన్నపెల్లి పిజి ఆర్ గార్డెన్‌లో నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ కి నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పర్వతగిరి మండలా నికి చెందిన పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఖాక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా తరుణి ఆధ్వర్యంలో పేద మహిళలకు చేయూత





**రాయపర్తి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సన్నూరు గ్రామంలో పేద కుటుంబాల మహిళలకు రూ.9 వేల రూపాయలతో బియ్యం, నిత్యావసర సరుకులు, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా సన్నూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు, రమణాచార్యులు,క్లబ్ సెక్రెటరీ లయన్ కూన పద్మావతి, లయన్ ఉమా రెడ్డి, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పీలు విధుల పట్ల అలసత్వం వహించరాదు

**– మెప్మా రివ్యూ మీటింగ్‌లో అడిషనల్ కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 15 :** బుధవారం రోజున మున్సిపల్ కార్యాలయం భూపాలపల్లి యందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) యొక్క అధికారులుమరియు సిబ్బంది తో, జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు స్పెషల్ ఆఫీసర్ పురపాలక సంఘ కార్యాలయం భూపాలపల్లి అధ్యక్షతన మెప్మాకు సంబంధించి రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతన మహిళా సంఘాల ఏర్పాటు, ఎస్.ఐ.జి.గ్రూప్ ల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ, స్ట్రీట్ వెండర్ లకు లోన్లు ఇప్పుటి మరియు రికవరీ మరియు ఇతర అంశాలపై అడిషనల్ కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో రిసోర్స్ పర్సన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ, తమ యొక్క టార్గెట్లను సకాలంలో పూర్తి చేస్తూ, వారు చేయవలసిన విధుల విషయంలో అలసత్వం వహించరాదని, ఎప్పటి పనులు అపుడే పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఎల్.డి.ఎం. తిరుపతి, డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ రాజేశ్వరి. ఏ.డి.ఎం.సి శ్యాంరావు, కమ్యూనిటీ ఆర్గనైజర్ నిర్మల మరియు రిసోర్స్ పర్సన్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హసన్పర్తి మండల అధ్యక్షులుగా ఎస్ఎస్ నిరంజన్ నియామకం



**ఎల్కతుర్తి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హసన్పర్తి మండల అధ్యక్షులుగా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన ఎస్.ఎస్ నిరంజన్ నియామకం జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు తెలిపారు ఆర్టిఐ చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లభించాల్సిన ప్రయోజనాలు అందేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా శివశక్తి అసూశక్తి రంగాల్లో పనిచేస్తున్న ప్రజల గృహ, కుటుంబ, సామాజిక సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి కమిటీ కృషి చేస్తుం దని వెల్లడించారు. తన నియామకంపై ఎస్ఎస్‌నిరంజన్ మాట్లా డుతూ, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ విధానాలను పటిష్ఠం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను అందించేందుకు నా సంపూర్ణ సేవలను అంకితం చేస్తానని అని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజకుమార్‌కు ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్ కుమార్‌కు వీరందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళలపై హింసను వ్యతిరేకించాలి, నివారించాలి

**డా.పల్లెపాడు దామోదర్, కార్యదర్శి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్**



**ఆత్మకూరు, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** మహిళల పై హింసను వ్యతిరేకించాలి, నివారించాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తెలిపారు. బుధవారం ఉదయం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రం లో దామెర, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్ లకు లింగాధారిత హింస, మహిళా చట్టాలుపై శిక్షణా కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. సమాజం లో సగభాగమైనా మహిళలు లింగ వివక్ష కారణంగా అనేక హింసలకు గురవుతున్నారు అని, మహిళల రక్షణకు, శ్రేయస్సుకు చట్టాలు ఉన్నాయని మహిళా సంక్షే మానికి సహకరిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మహిళా అభివృద్ధి, సంక్షేమం, రక్షణ పై అవగాహన పెంచుకోవాలి అన్నారు. వరంగల్ జిల్లాలో మహిళా సాధికారాతకు కోసం కృషి చేస్తున్న సర్వోదయ సేవలను విస్తరింప చేస్తామని అన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలకు, వితంతు మహిళలకు వ్యక్తిగతం గా,ఆర్థికం గా, సామాజికంగా అభివృద్ధి చెందటానికి సంస్థ ఇతర సంస్థల సహకారం తో సహకారం అంది స్తుందని అన్నారు.

గత 20సంవత్సరాలుగా సుమారుగా 30,000 కుటుంబ సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. పరకాల సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ మహిళా చట్టాలు,సహకరించే సంస్థలు తెలుసుకోవాలని, మహిళ లకు అండగా ఉండాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న 181 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సఖీ సేవలను ఉపయోగించు కోవాలని తెలిపారు. అడ్వకేట్ సత్యనారాయణ ప్రోగ్రాం సమన్వయ కర్త మహిళలు చట్టాలపై మాట్లాడుతూ.. గృహహింస చట్టం మహిళలు పొందే ఉపశమనాలు,దత్తత మొదలైన చట్టాలను వివరించారు.

పేద మహిళల కోసం జిల్లా నాయ సేవధికారిత సంస్థ ఉచితంగా బాధితుల తరుపున న్యాయ సహకారం అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ పద్మావతి, ఉమాదేవి, మంజుల, రోజారాణి, నస్రీమా, శ్రీదేవి, పుణ్యవతి, సంస్థ జెండర్ ఎక్స్పర్ట్ ఇందిరా, కోఆర్డినేటర్ రవీందర్, పాల్గొన్నారు.

# ముగ్గురు పరిశోధక విద్యార్థులకు తెలుగు విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్

**జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న**





**హన్మకొండ 15 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ హంటర్ రోడ్‌లోని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంకు చెందిన ముగ్గురు పరిశోధక విద్యార్థులకు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టోరేట్ ప్రకటించిందని జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య నాగపట్ల భక్తవత్సలరెడ్డి పర్యవేక్షణలో కళింగాంధ్ర కళారూపాలు–ఒక పరిశీలన అనే అంశంపై కూన వెంకట రామకృష్ణ, అలాగే తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ పర్యవేక్షణలో తెలంగాణ ప్రాంత పెరిక కుల సంస్కృతి, సంప్రదాయాలు – అధ్యయనం అనే అంశంపై రాజేశ్వరీ దుండె, కోయ గిరిజనుల పటం కథలు –అధ్యయనం అనే అంశంపై మహేశ్వరరావు చందా సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంధాలకు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు.

# గర్భినులు పౌష్టికహారం స్వీకరించాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**





**ఆత్మకూరు, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** గర్భినులు పౌష్టికహారం స్వీకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరకాల సిడిపిఓ కె. స్వాతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం ఆత్మకూరులో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. ప్రతి మహిళకు సమాజంలో చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. ఒక కుటుంబం, గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని కొనియాడారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, తాహసిల్దార్ జగన్ మోహన్ రావు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్పందన, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఉమా, సునీత, పద్మావతి, పుణ్యవతి, నజీమా పర్వీన్, శ్రీదేవి రోజా రాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బుగులోని జాతర సందర్భంగా అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్





**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 15 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామం పరిధిలో గల జరుగబోయే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా పలు అభివృద్ధి పనులను పరిశీలించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారా యణ రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మెట్ల వెడల్పు, కోనేరు, మంచినీరు బావి పనులకు మంజూరి ఇవ్వడం జరిగిందని మరియు కొత్తపల్లి నుండి బుగులోని జాతరకు రోడ్డు, తిరుమలగిరి నుండీ బుగులోని జాతర వరకు రోడ్డు మరియు జగ్గయ్య పేట నుండి బుగులోని జాతర వరకు రోడ్డు నిర్మాణ పనులకు 5.5 కోట్ల రూపాయలతో మంజూరు ఇవ్వడం జరిగిందని ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణ రెడ్డి,భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ కిష్టయ్య,ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు,పంచాయతీ రాజ్ అధికారులు,మిషన్ భగీరథ అధికారులు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్యే దర్శనం చేసుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసినారు. అనంతరం దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకా వేయించుకోవాలి

**– జిల్లా పశు వైద్య అధికారి : డాక్టర్ ఎస్ మురళీధర్ రావు**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించుకోవాలని జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్. మురళీధర్ రావు రైతులకు సూచించారు. బుధవారం జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గోజాతి, గేద జాతి ఏడవ విడత ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని జఫర్గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామపంచాయతీ వద్ద పశు వైద్య అధికారులు ప్రారంభించారు. మొదటిరోజు 23 క్యాంపులు నిర్వహించి 522 రైతులకు సంబంధించిన 5,748 పశువులకు టీకాలు వేసారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ 2025 అక్టోబర్ 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు నెలరోజుల పాటు ఈ టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నాలుగు నెలలు నిండిన పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణకు టీకా వేయించాలన్నారు. పశువులకు ఈ వ్యాధి సోకకుండా సంవత్సరంలో రెండుసార్లు అనగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. అంతేగాక వేయించినట్లుగా పశువులకు ట్యాగ్ వేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి పశువులకు సోకినట్లయితే ఉత్పత్తి, పునరుత్పత్తి నిలిచిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతారని, పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందని, కాలిలో పుండ్లు ఏర్పడి వ్యవసాయ పనులకు సహకరించవని తెలియజేశారు. 2030 వరకు గాలికుంటు వ్యాధిని పశువులలో సమూలంగా పారద్రోలేందుకు, రైతాంగం సహకరించాలని, జంతు సంబంధిత ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఎగుమతితో మంచి ధర పలకటం ఉంటున్నందున రైతులు అమూల్యమైన పశుసంపద కాపాడుకునేందుకు ఈ సువర్ణ అవకాశం తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ దేవేందర్, పశు వైద్యులు డాక్టర్ శ్రీనాథ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్స్‌కు చేరుకున్న ఎల్ఎండీ వాటర్

**– వారం రోజుల నీటి కొరతకు తెర**



**ధర్మసాగర్, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి) :** వరంగల్ పట్టణ ప్రజలను వారం రోజులుగా వేధించిన త్రాగునీటి సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. మంగళవారం అర్ధరాత్రి ధర్మసాగర్ 60 ఎల్ ఎండీ ఫిల్టర్ బెడ్ కు ఎల్ఎండీ వాటర్ చేరుకున్నాయి. బుధవారం మధ్యాహ్నం కరీంనగర్ ఎల్ఎండీ నుండి ధర్మసాగర్20, 25.5 ఎల్ఎండీ ఫిల్టర్ బెడ్స్ కు నీరు చేరింది. ఫిల్టర్ బెడ్స్‌లోకి నీరు రావడంతో వాటర్ ఫిల్టర్ చేసి ట్యాంకుల నింపుదల పనులు ప్రారంభమయ్యాయి. ఫిల్టర్ చేసిన నీటిని వివిధ మండలాలకు సరఫరా చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. గత వారం రోజులుగా ఎల్ఎండీ వద్ద గేట్ వాల్వ్ రిపేర్ కారణంగా వరంగల్ పట్టణంలోని అనేక ప్రాంతాలకు, పలు మండలాలకు త్రాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేసి సమస్యను పరిష్కరించారు. ఎల్ఎండీ వాటర్ చేరడంతో వరంగల్ పట్టణంలోని పలు ప్రాంతాలకు, పలు మండలాలకు చెందిన ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ వేయించు కోవాలి

**పశువైద్యాధికారి డాక్టర్ శృతి**



**రాయపర్తి అక్టోబర్ 15 ప్రజాజ్యోతి :** గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని రాయపర్తి పశు వైద్యాధికారి శృతి అన్నారు. నేటి నుండి నవంబర్ నెల నవంబర్15.11.2025 వరకు రాయపర్తి మండలం లో అన్నీ గ్రామంలో పశువులకు (ఎడ్లు మరియు గేదలలో) గాలి కుంటు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుంది అన్నారు. బుధవారం కాట్రపల్లి గ్రామం లో గాలి కుంటూ టీకాల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. శ్రుతి, వెంకటయ్య (ఎల్.ఎస్.ఏ), గణేష్ (వి.ఏ) , సిబ్బంధి మరియు రైతులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే టోల్ ఫ్రీ నంబర్‌లపై విద్యార్థులకు అవగాహన



**పర్వతగిరి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ సంక్షేమ అధికారి రాజమణి ఆధ్వర్యంలో పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయకు లింగారెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జెడ్ పిహెచ్ఎస్ ఏనుగల్ గ్రామంలో విద్యార్థినిలకు జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బాలికల హక్కులను కాపాడటం వారి ప్రతిభను వెలుగులోకి తేవడం సమాన హక్కులతో కూడిన సమాజాన్ని నిర్మించడం మన అందరి బాధ్యత అని అన్నారు. పోషణ చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ రక్షణ హింస నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించవలసిన అవసరాన్ని వివరించారు. డబ్ల్యూ సిడిఎస్సి విభాగం సేవలు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి విద్యార్థులకు 1098, 181, 100, 1930, 14567 వివరించారు. అలాగే రుతుక్రమ పరిశుభ్రత గురించి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యూ టి అరుణ, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఎండి మజాహర్, వి కేశవులు, ఎస్ విజయలక్ష్మి, నస్రా విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి పీహెచ్‌సీని సందర్శించిన అంతర్జాతీయ మానవ హక్కుల ప్రతినిధులు

**– పాలకుర్తి విజయ్ కుమార్– గడ్డం సుభద్ర**



**నల్లబెల్లి/ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్– జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్యతో పాటు సిబ్బందితో సమావేశమై పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటంపై చర్చించారు. వారు ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నిరుపేద ప్రజలకు నిరంతరంగా నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు హెప్సీబా. కిషన్ నాయక్. స్టాఫ్ నర్స్ సౌజన్య పాల్గొన్నారు.

# బాణాసంచా నిల్వచేసినా, అమ్మిన కఠినా చర్యలు

### కోదాడ అగ్నిమాపక అధికారి సుబ్బరామిరెడ్డి

మునగాల, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):
బాణాసంచా అక్రమంగా నిలువ చేసిన, అనుమతులు లేకుండా అమ్మిన కఠిన చర్యలు తీసుకోబడునని కోదాడ అగ్నిమాపక అధికారి పి.సుబ్బరామి రెడ్డి బాణాసంచా వ్యాపారులకు తెలియజేశారు. దీపావళి పండుగ సంద ర్భంగా ప్రజల భద్రత దృశ్య కఠిన హెచ్చరికలు జారీ చేశారు.సంబంధిత అధికారుల నుండి ముందుగా అనుమతి పొందాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని, క్యూ పద్ధతి పాటించాలని, అధికారులు సూచించిన ప్రదేశా లలో మాత్రమే విక్రయాలు జరపాలని, ఎక్కువ ధరకు విక్రయించొద్దని, జన రద్దీ ఉండే ప్రదేశాలలో దుకాణాలు ఏర్పాటు చేయవద్దని, దుకాణాల మధ్య కనీస దూరం పాటించాలని, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ,విద్యుత్ తీగల కు ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాలలో చిన్నపిల్లలతో విక్రయాలు జరుపవద్దని దుకాణ నిర్వాహకులకు తెలియజేశారు అదేవిధంగా,ఎవరైనా ఇళ్ల వద్ద బాణాసంచా తయారు చేసిన ఇంట్లో బాణాసంచా నిల్వచేసిన సమాచారం ఇవ్వాలని, అమ్మకాలు, తయారీకి సంబంధించిన చట్టబద్ధమైన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా తయారు చేస్తున్న, అనుమతి లేకుండా నిలువ చేసిన 112,100 నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.



# గుండె,ఊపిరితిత్తుల పునర్జీవనం(సి పి ఆర్) పై అవగాహన కార్యక్రమం

మునగాల అక్టోబర్ (15 ప్రజాజ్యోతి):
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం పై మునగాల మండలం తాడువాయి గ్రామ పరిధిలోని



సెయింట్ ఆన్స్ స్కూలు నందు విద్యార్థులకు డాక్టర్ వినయ్ , డాక్టర్ వైష్ణవి , ఆరోగ్య విస్తరణ అధికారి బి. భాస్కర్ రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె పోటు సంభవించినట్లయితే వెంటనే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సి పి ఆర్) ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వలన గుండె పోటు వస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్లు, విద్యార్థులు, ఆశ కార్యకర్త మయూరి, పాల్గొన్నారు.

# రామయ్య మృతి బాధాకరం

### బూత్కూరి వెంకటరెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి:
కరివిరాల గ్రామానికి చెందిన పాతకోట్ల రామయ్య మృతి బాధాకరమని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి



అన్నారు. కరివిరాల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతకోట్ల నాగేశ్వరరావు తండ్రి పాతకోట్ల రామయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మృతుని పార్థివదేహం పై పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాగిత రామచంద్రపురం ఫ్యాక్స్ చైర్మన్ గోసుల రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,దున్నా శ్రీనివాస్,వేపూరి సుదీర్,మచ్చికంటి వెంకటరెడ్డి, కత్తి విజయ్,దున్నా లింగయ్య,ఎలుగూరి నాగరాజు,గద్దల వెంకటేశ్వర్లు,కొండా పూర్ణా బిఆర్ఎస్ నాయకులు మారుతి ఉపేందర్,దాసరి శ్రీను,పందిటి క్రాంతి కుమార్,బుడే గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం ,అక్టోబర్ 15 ,ప్రజా జ్యోతి:
జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతిలో ఖాళీగా ఉన్న పరిమిత సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. పద్మ తెలిపారు. ఈనెల 16, 17 తేదీలలో ఇమాంపేట గురుకుల పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తులతోపాటు కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల హాల్ టికెట్స్ ఇతర జిరాక్స్ ప్రతులు జతపరిచి దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ సంవత్సరం ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు ఇమాంపేట పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

### కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

### పేద కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి గా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త

కోదాడ టౌన్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):
భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు



విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం కలాం జయంతి సందర్భంగా కోదాడ పట్టణం గాంధీ పార్క్ లో ఉన్న కలాం విగ్రహానికి స్వర్ణ భారతి, విజయీభవ ట్రస్టు, ఇరుకుళ్ల ఫౌండేషన్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ భారతారావు, పోతుగంటి నాగేశ్వరరావు లతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎక్కడో పేద కుటుంబంలో జన్మించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులును సంపాదించుకున్నారని అన్నారు. రాష్ట్రపతి గా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని ఆయన సేవలను స్మరించారు. అనంతరం కలాం ఆశయాలు సాధిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ భారతారావు, పోతుగంటి నాగేశ్వరరావు లను అబ్దుల్ కలాం అవార్డులతో ఘనంగా సన్మానించారు. ఈ





కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, చారు గండ్ల ప్రవీణ రాజశేఖర్, కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు, పందిరి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్,సాయి, వెంకటరమణ, నరేందర్, గీతా, వంగవీటి లోకేష్,బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్గొండ అక్టోబర్ 15
(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ఈ ఖరీఫ్ ధాన్యం కనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సంబంధిత




అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకుగాను 375 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని పంపించామని, ఇంకా మరో 25 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకునెందుకు అవకాశం ఉందని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించే విషయంలో లారీల సమస్య తలెత్తకుండా చూడాలని, మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, అలాగే తేమ కొలిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలను



సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మండల స్థాయిలో ఐకెపి కేంద్రాలకు సంబంధించి ఏపీవోలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. హార్వెస్టర్ల వివరాలను సైతం సేకరించాల్సిందిగా ఆయన ట్రాన్స్పోర్ట్, పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించేందుకుగాను ముందుగా 40 లారీలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ను ఆదేశించారు. అంతక ముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ఆల్ టైం రికార్డ్ సాధించిందని, ఈ వానాకాలం 148.3 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుందని తెలిపారు. ఈ ఖరీఫ్ లో పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని, ప్రత్యేకించి ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడ రవాణా సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా అవగాహన కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మేందుకు నిరీక్షించే పరిస్థితి తీసుకురావద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఈ విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని, రైతులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. గత యసంగిలో అధికారులు, మిల్లర్లు , ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమన్వయంతో సత్ఫలితాలను సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు ధాన్యం సేకరణను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా 2025- 26 ఖరీఫ్ ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న, సోయా పంటల సేకరణ పై కూడా దృష్టి సారించాలని అన్నారు. అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఏనుగు యశ్వంత్ రెడ్డిని అభినందించిన కోడి శ్రీనివాస్

చండూరు, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):




చండూరు మున్సిపాలిటీ లక్కినేని గూడెంకీ చెందిన ఏనుగు అమరేందర్ రెడ్డి, మాధవి దంపతుల కుమారుడు యశ్వంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో వనపర్తి మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. మెడికల్ సీట్ సాధించిన యశ్వంత్ రెడ్డిని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు బుధవారం నాడు గాంధీజీ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏనుగు అమరేందర్ రెడ్డి గతంలో బైక్ మెకానిక్ చేసి, ప్రస్తుతం దంపతులిద్దరూ వ్యవసాయం చేస్తూ తనకున్న ఇద్దరు పిల్లలను కష్టపడి చదివించారని, నాలుగు సంవత్సరాల క్రితం తమ కూతురు ఏనుగు హారిక టిఆర్ఆర్ కాలేజీ పటాన్ చెరువులో ఎంబీబీఎస్ సీటు సాధించి, ప్రస్తుతం హౌస్ సర్జన్ చేస్తుందని, ఇప్పుడు కుమారుడు యశ్వంత్ రెడ్డి మెడికల్ సీటు సాధించడం గర్వకారణమన్నారు. ఇద్దరూ విద్యార్థులు పదవ తరగతి వరకు గాంధీజీ విద్యాసంస్థల్లో చదివారని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని అందరు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. భవిష్యత్తులో వీరిద్దరూ మంచి డాక్టర్లుగా పేరు ప్రఖ్యాతులు సాధించి, ఈ ప్రాంతానికి, సమాజానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కోవెలలో తొమ్మిదవ రోజు కొనసాగిన అన్న ప్రసాద వితరణ

అనంతగిరి, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా





ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ తొమ్మిదవ రోజు బుధవారం కావడంతో సుమారుగా 550 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు. బుధవారం అన్న ప్రసాద వితరణ దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు కొండవీటి సుబ్బారావు,లలిత దంపతులు వారి తరపున గింజుపల్లి సురేష్ గురుస్వామి చేతుల మీదుగా ప్రారంభించనైనది, మరియొక దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు సట్టు గణేష్ , లీల దంపతుల కూతురు కియారా మొదటి పుట్టినరోజు సందర్భంగా వ్యవహరించినారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణకు సహకరించిన దాతలకు అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు అన్నదానం 58 రోజుల పాటు కొనసాగుతుందని ఎవరైనా దాతలు ఉంటే సంప్రదించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమం లో పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు,గింజుపల్లి సురేష్ స్వామి,గాదం లింగయ్య, పి. నరసింహారావు, ఐ. వెంకటేశ్వర్లు, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్,అల్లెబోయిన కోటయ్య,గాదం శ్రీను,దార్ల శ్రీను,సి హెచ్ రామకృష్ణ, తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల గుర్తింపుపై గ్రామసభలు..

నడిగూడెం, అక్టోబర్ 15 ,ప్రజాజ్యోతి:
ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను కలిపించేందుకు ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో పనులను గుర్తించాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు.బుధవారం నడిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో 2025-26 ఆర్థిక



సంవత్సరానికి గ్రామాల్లో చేపట్టే ఉపాధి పనులపై గ్రామ సభ నిర్వహించారు. నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలో టి ఏ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, నాయకులు దున్నా శ్రీనివాస్, దున్నా లింగయ్య, మిడిసిన మెట్ల శేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న బిసి సంఘాల బంద్ ను విజయవంతం చెయ్యాలి: సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):
తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల అమలుకు బిసి సంఘాలు అక్టోబర్ 18న చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు తెలంగాణ



మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిసి వర్గాల హక్కుల సాధన కోసం, రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరగాలనే డిమాండ్‌తో ఈ బంద్ నిర్వహించడం సముచితం అన్నారు. బిసి వర్గాలు రాష్ట్ర నిర్మాణంలో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినా, ఇప్పటికీ తమకు తగిన గౌరవం, స్థానాలు లభించకపోవడం బాధాకరం. ప్రభుత్వం వెంటనే బిసి వర్గాల సమస్యలపై దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకోవాలి కేంద్ర రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ అమలకు కృషి చేయాలని కోరారు. బిసి సంఘాల పోరాటానికి మేము భుజం కలుపుతున్నాము. ఈ బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని కోరుతున్నాము. అన్ని రాజకీయ పార్టీలు అన్ని సంఘాలు, వ్యాపార వాణిజ్య విద్య ఉద్యోగ సంఘాలు సంఘటిత అసంఘటిత కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గాలి కుంటూ వ్యాది నివారణ టీకాలు




**కమ్మర్‌పల్లి అక్టోబర్ 15,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 83 గోజాతి, 109 గేదెజాతి పశు వులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ .రాజశేఖర్ రావు మాట్లాడుతూ ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడడం వల్ల నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం ,పాల ఉత్పత్తి తగ్గిపోవడం ,చూడి పశువులు అబార్షన్లు అవడం ,వంటి లక్షణాలు ఏర్పడతాయి .కావున రైతులు ముందు జాగ్రత్త కొరకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు చేయించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు మరియు పశు వైద్య సిబ్బంది , ప్రవీణ్ రెడ్డి, స్వరన్ గోపాలమిత్ర, పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మోర్తాడ్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం కమ్మర్ పల్లి ఏఎంసి చైర్మన్ పాలెపు నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు దళారులను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని కొనియాడారు. ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు మహిపాల్ రంజిత్ నవీద్ జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ గోపి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, నాగభూషణం ఏనుగు మోహన్ కొమిరే శ్రీధర్ సుధన్ అబ్దుల్ మోయిజ్ ఐకెపి అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత




**కమ్మర్‌పల్లి అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం చేయూత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిరుపేద మహిళ సంపంగి మాధురి కీ స్వయం ఉపాధి సాధనంగా కుట్టుమిషన్ అందజేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు లుక్క గంగాధర్ మాట్లాడుతూ,సంపంగి మాధురి తన ఇంట్లో పెద్దదిక్కు భర్త బాలరాజ్ మరణించడంతో తన ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబ భారాన్ని మోయడంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో ఇలాంటి నిరుపేద మహిళలకు ఇస్తే స్వయం ఉపాధి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటారని అన్నారు. సంపంగి మాధురి మాకు కుట్టుమిషన్ సహాయం చేసినందుకు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రేవతి గంగాధర్, క్యాషియర్ తెడ్డు రమేష్, పాలెపు నర్సయ్య,సుంకరి విజయ్,సుర కంటి చంద్రశేఖర్,ప్రదీప్, రాజేశ్వర్,పవన్,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 2003-2004 పదవ తరగతి బాయ్స్ బ్యాచ్ ఆత్మీయ కలయిక



**కమ్మర్ పల్లి,అక్టోబర్ 14,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కోనాసమందర్ ఉన్నత పాఠశాల చదివిన 2003-2004 బ్యాచ్ బాయ్స్ అమీర్ నగర్ బాల్య తాండ దగ్గర గ్రామ శివారులో కలుసుకున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశంలో ఉన్న కొందరు దసరా పండుగ సందర్భంగా ఇండియకి వచ్చిన దశలో కలిసి ప్రోగ్రాం సెట్ చేసుకొని కలుసుకున్నారు. హైదరాబాద్, సిద్దిపేట లో ఉ న్నవారు సైతం ప్రత్యేకంగా తమ క్లాస్ మెంట్ మిత్రులను కలుసుకోవడానికి వచ్చారు. ఇలా చాలా రోజుల తర్వాత కలుసుకున్న పూర్వ మిత్రులు ఎంతో ఆప్యాయంగా కలుసుకొని, తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తమ ఆనందాన్ని వ్యక్త పరుచుకున్నారు. వంటలు చేసుకొని, పానీయాలు సేవించి ఇన్నేళ్ళ విద్యార్థి దశ బంధాన్ని, తీపి గుర్తులను నెమరేసుకొని సంతోషంగా గడుపుకున్నారు.ఉపాధ్యాయులను ఇమిటేట్ చేస్తూ, క్లాస్ లో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వివిధ హోదాల్లో, బిజినెస్, వ్యవసాయం,లలో ఉన్నా కూడా అందరూ తమ పనులను వదిలి వచ్చి కలుసుకున్నందుకు అందరూ సంతోషం వ్యక్త పరుచుకున్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టు ఎంపిక




**కామారెడ్డి ప్రతి నిధి అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మరియు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల సెలక్షన్ ను కామారెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అండర్ 17 వాలీబాల్ బాలుర మరియు బాలికల రాష్ట్ర స్థాయి జట్టును సెలక్షన్ చేయడం జరిగింది. ఇందులో నిజామాబాద్ కు చెందిన విద్యార్థులు ఏడుగురు మరియు కామారెడ్డి నుంచి ఆరు మంది బాలురలను సెలెక్ట్ చేయడం జరిగింది.అలాగే బాలికల నుండి నిజామాబాద్ కు చెందిన ఏడుగురు సెలెక్ట్ అవడం జరిగింది అలాగే కామారెడ్డికి చెందిన ఆరుమంది బాలికలను సెలక్షన్ చేయడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలు తేదీ 16 10 2025 నుండి 18 10 2025 వరకు సంగారెడ్డి జిల్లాలోని పటాన్చెరువులోని మైత్రి గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కె. హీరాలాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉ పాధ్యాయులు స్వామి గౌడ్ అశోక్ నయా బ్రసులు రాజా గౌడ్ బాలయ్య లక్ష్మణ రాథోడ్ కొడగంటి సతీష్ శేఖర్ మరియు నిజామాబాద్ కు చెందిన ఉ పాధ్యాయులు శ్రీనివాస్ గారు మధుగారు నగేష్ సురేష్ గారు మరియు తదితర వ్యాయామ ఉ పాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఎస్‌జిఎఫ్‌యు17 వాలీబాల్ బాలికల రాష్ట్రస్థాయి ఆర్‌ఆర్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 15. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి డిస్ట్రిక్ట్ లెవెల్ వాలీబాల్ సెలక్షన్స్ లో ( పృథ్వీజా) ఆర్.ఆర్ హై స్కూల్ విద్యార్థి స్టేట్ సెలక్షన్ కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి విద్యార్థి ని అభినందించారు. రానున్న రోజులలో గొప్ప క్రీడాకారులు గా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తు లో ఉన్నతంగా రాణించాలి కోరారు.ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి, రామ్ రెడ్డి పాల్గొన్నారు.



# వరద కాలువ అక్కుడేక్టు గండిపడిన ఘటనపై విచారణ చేపట్టాలి



**మోర్తాడ్ అక్టోబర్15( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని గాండ్లపెట్ గ్రామంలోని వరద కాలువ ఆక్యుడెక్ట్ గండిపడిన ఘటనపై విచారణ జరిపిచర్య తీసుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్ రాష్ట్ర కార్యదర్శి బి దేవారం ఏఐపికే ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి కిషన్ మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ రెండవ దశ పనుల భాగంగా వరద కాలువ నిర్మాణం పనులు 130 కిలోమీటర్లు పూర్తిచేసి మిడ్ మానేరు నీటితో నింపాలని లక్ష్మీకాల ద్వారా సుమారు 22,000 ఎకరాలు సాగు చేయబడుతుందని అన్నారు. కాలువ కట్టలు అక్విడేట్లు మెయింటెనెన్స్ సంబంధిత ఇరిగేషన్ అధికారులు చూడాలని ఏప్రాంతంలో అయినాలీకేజీలు ఉన్నాయా పరిశీలించాలని ఇది పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు ఈ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మి కెనాల్ సుమారు మూడున్నర కిలోమీటర్ల తో నిర్మాణమై 22000 ఎకరాలు బాల్కొండ నియోజకవర్గంలో సాగు అవుతుందని కానీ కాలువ శిథిలావస్థకు వచ్చిందని ఇప్పటికే రైతులు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకుని నాథుడే లేదని గాండ్లపేట ప్రమాదాన్ని పసికట్టడంలో ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని వారు అన్నారు.ఈ గండి పడడంతో మామిడి రాజన్నని దళిత రైతు మూడు ఎకరాలు వరి పంట మొత్తం సర్వనాశనమైందని అంతేకాకుండా మీటర్ ఎత్తుతో ఉ సికెమెటవేసిందని తిరిగి సాగులోకి తీసుకురావాలంటే కనీసం నాలుగు లక్షల రూపాయలు దళిత రైతుకు ఆర్థిక భారం పడుతుందని మొత్తం వరి పంట నష్టాన్ని పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా దళిత కుటుంబం తమ పట్టా భూమిని ఆన్లైన్ ఎక్కించమని అధికారుల చుట్టూ తిరుగుతున్న దళిత రైతును పట్టించుకున్న పాపాన పోలేదని వెంటనే దళిత రైతు కుటుంబానికి 5లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వరద కాలువతో పాటు284 కిలోమీటర్ల కాకతీయ కాలువలో పూడికతో నిండిపోయిందని లోకమెరిగిన సత్యమని సర్వే చేసి లోటుపాట్లను సరిచేయాలని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూడిక పూర్తిగా నిండిపోయి సామర్థ్యం తగ్గిపోతుందని ఉత్తర తెలంగాణ రైతాంగానికి పెను ప్రమాదం ఏర్పడుతుందని సామర్థ్యాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ వి బాలయ్య మాజీ ఎంపీటీసీ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు సత్యక్క రాజారెడ్డి దయాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కారణ్య నియామకాలతోనే ఐకేపీ సిబ్బందికి భరోసా



**కమ్మర్‌పల్లి అక్టోబర్ 15,ప్రజా జ్యోతి.** విధి నిర్వహణలో ఉ ంటూ అకాల మరణం చెందిన సేర్ప్- ఐకెపి సిబ్బంది కుటుంబీకులకు కారుణ్య నియామకాలతోనే భరోసా లభిస్తుందని నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ పేర్కొన్నారు. బుధవారం కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన ఐకెపి సిసి రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించి జిల్లా ఐకెపి సిబ్బంది విరాళాల ద్వారా చమచేసిన రూపాయలు 75000 టీఎన్జీవో కార్యదర్శి శేఖర్, ఐకెపి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగాధర్, జిల్లా జేఏసీ చైర్మన్ బత్తుల మాణిక్యం, రవి విఠల్‌తో కలిసి మృతుడి భార్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉ ద్యోగుల సంక్షేమం విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తుందని, ఐకెపి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇదివరకే ఇచ్చిన వినతి మేరకు కారుణ్య నియామకాల కోసం ఫైలు ఆర్థిక శాఖకు చేరిందని కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వము ఆధ్వర్యంలో కారుణ్య నియామకం కింద మృతుడు రాజేశ్వర్ కుటుంబీకులకు ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో పేద మహిళల సంక్షేమం కోసం 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఐకెపి సిబ్బంది సేవలను గుర్తించి కారుణ్య నియామకాలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా నాశెట్టి సుమన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఐకెపి ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ చైర్మన్ బత్తుల మాణిక్యం, ఐకెపి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగాధర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున లభించే ఇన్సూరెన్స్ పిఎఫ్ వంటి సౌకర్యాలతో పాటు స్థానికంగా సిబ్బంది ఆనవాయితీ ప్రకారం మరణించిన కుటుంబీకులకు విరాళాలు అందజేయడం జరుగుతుందని ఆ విధంగా ప్రోగు చేసిన రూపాయలు 75 వేలను తాత్కాలిక అంద చేశామన్నారు.

# యువత తస్మాత్ జాగ్రత్త!

## - పిల్లలు కాదు పిచాచులు
## - భవిష్యత్తు కాలానికి తలనొప్పులు
## - తల్లితండ్రులకు అష్ట కష్టాలు

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 15 (ప్రజా జ్యోతి)** పిల్లలు కాదు పిడుగులు, అని పెద్దలు ముచ్చటగా అలనాటి సామెత మాట. కానీ ఈనాటి పిల్లలు పదవ తరగతి పూర్తి చేసిన నాటినుండి వాడు జీవితంలో సెటిల్ అయ్యేవరకు కొందరు పిల్లలు తల్లిదండ్రులకు పిడుగులు కాదు పిచాచులుగా తయారవుతున్నారు. సమాజానికి, కన్న తల్లిదండ్రులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అటు సమాజంలో ఇటు కుటుంబంలో కునుకు లేకుండా చేస్తున్నారు. పిల్లల పెంపకంతో పని లేకుండా చిన్ననాటి నుండి నేర ప్రవృత్తితో పెరుగుతున్నారు. చుట్టూ ఉ న్నవారి పరిసరాల ప్రభావం, స్వేచ్ఛగా జీవించే వెల్సుబాటు, భౌతిక అవసరాలకు సరిపడా ఆర్థిక వెలుసుబాటు కుటుంబానికి కలిగి ఉండడం ఇది అవసరం అని తెలిసేలోపే పిల్లలకు తల్లిదండ్రులు సర్దుబాటు చేయడం వలన పిల్లలు తన అవసరం ఏమిటో తెలియకుండా పోతుంది. పిల్లలను దీక్షనంగా గమనిస్తేనే తప్ప వారు తప్పటడుగులు వేస్తున్నారన్న అనే విషయం గమనించలేనంతగా ఉ ంటున్నారు. ఎవరి స్థాయిలో వారికి చెడిపోవడానికి ఆ కుటుంబ వెలుసు బాటు లేదా అవసరానికి సమకూర్చగలిగిన స్తోమత, వారికి కావలసిన సాధనాలు అవసరం లేకపోయినా బండి, సెల్లు, కారు, డబ్బు విలాసమంతమైన ఇల్లు. పల్లెల్లో రాజకీయ నేపథ్యంతో కూడిన వాతావరణం ఇలా ఒకటి అని కాదు తొందరగా చెడిపోవడానికి కావలసిన ప్రతి ఒక్క సాధనాలు అందుబాటులో ఉ ంటున్నాయి. ఇది చేయవచ్చు చేయకూడదు అని ఆలోచన శక్తి లేకుండా స్నేహం, ఇంటర్నెట్, హారర్ చిత్రాలు యూట్యూబ్లో ఎక్కువ సమయం పలు రకాలు వారికి దగ్గరగా ఉన్నాయి వాటితో గడపడానికి ఎక్కువగా ఇష్టపడతారు. ఉ మ్మడి కుటుంబాలుగా లేకపోవడం, అడిగిందే తడువుగా తల్లిదండ్రులు ఇవ్వడం ఆహార అలవాట్లు చిరు దిండ్లకు అలవాటు పడడం ఒకటికి ఇంకొకటి తోడుగా పిల్లల ఆలోచనలు రూపాంతరం చెందుతున్నాయి. మత్తు పానీయాలు, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలు సైతం తల్లిదండ్రుల కంటపడకుండా అలవాటు చేసుకుని ఆ మైకంలో తప్పులు చేసి తల్లిదండ్రులకు తలనొప్పులు తెచ్చి కుటుంబం వీధిన పడేలా చేస్తున్నారు. జీవితంలో స్థిరపడడానికి కావలసిన విలాసవంతమైన జీవితం, ఇదే ప్రపంచమని భమించి ఇటు సమాజాన్ని అటు కుటుంబాన్ని మతిభ్రమించేలా చేస్తున్నారు. క్రిమినల్ మైండ్ తో అనునిత్యం నేరపూరితమైన జీవితంలో మునిగిపోతున్నారు. జీవితం గురించి కుటుంబం గురించి ఆలోచన లేకుండా మూడు పదుల వయసు దాటుతున్న ఉ ద్యోగం, పెండ్లి, సొసైటీ కుటుంబ బాధ్యత మరిచి ముప్పేట మూడు పూటలు తిని కన్న తల్లిదండ్రులకు భారంగా మారుతున్నారు. కన్న నేరానికి భరించక తప్పదు అన్నట్లుగా తల్లిదండ్రులకు శాపగ్రస్తులుగా కొందరు యువత సమాజానికి, కుటుంబానికి భారంగా తయారవుతున్నారు. కొందరికి ఆకలి అనేది అవసరం అనేది లేకుండా తిరుగుతున్నారు. పనిచేసి బ్రతకడానికి ఉ ద్యోగం ఒకటే మార్గం కాదు. ఒళ్ళు వంచి ఒళ్ళు వంచి పని చేస్తే పలుమార్గాలు యువత కాళ్ల దగ్గరికి వస్తాయి. కానీ పనిచేసే బ్రతికే అవసరం లేకుండా పోతుంది ఈనాటి కొందరు యువతకు ఆర్థికంగా వెలుసుబాటు కలిగి ఉండడం. మధ్యతరగతి చిన్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ నిత్యావసర వస్తువులు పింఛను, వ్యవసాయ కార్మికుల జీవనోపాధి ఆర్థిక వెలుసుబాటు కొరకు ఓట్ల భయంతో రాజకీయ నాయకులు అందిస్తున్న తాయిలాలు ప్రభుత్వ స్కీముల రూపంలో పనిచేయకుండా యువత సోమరితనాన్ని పెంచే ప్రభుత్వ పథకాలు రేపటి కొరకు తిండి లేదు అనే భయం ఈనాటి యువతకు కిలో రూపాయి సన్న బియ్యం. యువతకు ఉపాధి కల్పించే కల్పించే పథకాలు రచించకుండా ఉచితంగా ఉ పాధి కల్పించే విధంగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. చిన్నతనములోనే డ్రగ్స్ కు అలవాటు పడకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండే కఠినంగా వ్యవహరించే చట్టాలు, అరికట్టే వ్యవస్థ ఇప్పుడు ఎంతో అవసరం. ఆ తరహాలో ప్రభుత్వం ఆలోచన చేయకపోతే చేతికి వచ్చిన యువత చేజారిపోతుంది. అటు సమాజానికి ఇటు కుటుంబానికి యువత భారంగా మారే రోజు వస్తుంది. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వాలు జాగ్రత్తగా పడాలి.

# బీడీలకు సరిపడ తునికాకు ఇవ్వాలి




**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 15 (ప్రజాజ్యోతి)** దేశాయ్ బీడీ ఫ్యాక్టరీకి చెందిన వేలాదిమంది కార్మికులను యజమాన్యం చేస్తూ నిలువు దోపిడిని వెంటనే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయం. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని గడ్కోల్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా .జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న కుటీర పరిశ్రమ.. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని చట్ట విరుద్ధంగా దేశాయి బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యం 1000 బీడీలకు పది రూపాయలు తక్కువ ఇవ్వడము (చట్టానికి దొరకకుండా) నిలువు దోపిడీ అవుతుందని తీవ్రంగా విమర్శించారు... ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ముడి సరుకు తుట్టిని (ఆకు తక్కువ పడితే కొనుగోలు చేసి బీడీలు ఇవ్వాలి.) కార్మికులు కొనుగోలు చేసి బీడీలు చేసి ఇవ్వాలి ఇది 100కు 100% కార్మిక చెట్టవ్యతిరేక చర్యఅవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు బీడీ యజమాన్యం తినుబండారాలైన కురుకురే.. దీపావళి పండుగ సందర్భంగా స్వీట్లు.. కారా పాకెట్లు తప్పనిసరి కొనుగోలు చేసే విధంగా బలవంతంగా అంటకట్టే పద్ధతి సమంజసం కాదని ఈ పద్ధతి గత పది సంవత్సరాలుగా కొనసాగుతుందని కోట్లాది రూపాయలు కార్మికులకు నష్టం చేస్తున్నారని అన్నారు.అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల నష్టపరిచే ఈ పద్ధతుల్ని మానుకోవాలని కోరిన ఫలితం లేకపోవడంతో నేడు నేడు 16 అక్టోబర్ రోజున ఛలో రేంజ్ ఆఫీసు డిమాండ్ చేస్తామని అన్నారు.. దీనికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో... తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు, బి. కిషోర్, ఎం. లింబాన్న,కిరణ్,.. తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు డిచ్పల్లి ఎస్సై షరీఫ్





**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 15 (ప్రజాజ్యోతి)** చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు డిచ్పల్లి ఎస్సై షరీఫ్. నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి మండల కేంద్రంలో గల రైల్వే స్టేషన్ ఎదుట ట్రాఫిక్ నియంత్రణకు ఎస్సై షరీఫ్ బుధవారం సహాయక చర్యలు చేపట్టారు. డిచ్పల్లి రైల్వే స్టేషన్ ఎదుట నుండి నిత్యం వెయ్యిల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రైల్వే స్టేషన్ ప్రవేశం దారి ఎదుటనే బస్సులు ఆటోలు ఆపడం వల్ల ట్రాఫిక్ కు సమస్య తలెత్తుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఆటోడ్రైవర్లను బస్సు డ్రైవర్లను సహకరించాలని ఎస్సై కోరారు. ఆర్టీసీ బస్సులు కొత్తగా ఏర్పాటుచేసిన రిక్వెస్ట్ బస్సు స్టాప్ లోనే ఆపాలని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ఎక్కడపడితే అక్కడ ఆటోలను ఆపకుండా రిక్వెస్ట్ స్టాప్ లో ఆటోలు ఆపుకోవాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా వేసుకున్న వ్యాపార షెడ్డులను తొలగించాలి లేనియెడల కఠిన చర్యలు తప్పన్నారు. అనంతరం ఎస్సై షరీఫ్ రైల్వే స్టేషన్ ప్రహరీ గోడ పక్కన పరిసరాలలో పిచ్చి మొక్కలను వ్యర్థ పదార్థాలను తదితర వస్తువులను తొలగించి శు భ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై షరీఫ్ కానిస్టేబుళ్లు వినోద్ రాజేందర్, దశరథ్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు ప్రతిఫలం సత్కారాలు

49 సార్లు రక్తదానం చేసిన "జీవనదాత" డి ఓంప్రకాష్

– డాక్టరేట్ సత్కారంతో గౌరవం పొందిన రక్తదాత










**నారాయణఖేడ్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నాగల్గిద్దా మండలం ఉట్‌పల్లి గ్రామానికి చెందిన మారుతి, నాగమ్మ దంపతుల రెండవ కుమారుడు డోనగామ ఓంప్రకాష్ చిన్ననాటి నుంచే సేవామార్గాన్ని తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. గ్రామ ప్రజలకు సేవ చేస్తూ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ ముందుకు సాగారు. డి. ఓంప్రకాష్ ఎం.ఏ ఎకనామిక్స్, ఎం.ఏ సోషియాలజీ, ఎం.ఏ పొలిటికల్ సైన్స్, బిఎడ్, బి.ఎల్.ఎస్.సి, ఎం.పి.హెచ్.డబ్ల్యు, (ఎల్.ఎల్.బి) వంటి పలు ఉన్నత విద్యార్హతలు సాధించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన ఇప్పటివరకు 49 సార్లు రక్తదానం చేసి అనేకమందికి కొత్త జీవం అందించారు. ప్రతి రక్తదానం వెనుక ఒక ప్రాణం నిలుస్తుందనే నమ్మకంతో, రక్తదానాన్ని తన సేవాధర్మంగా మార్చుకున్నారు. ప్రతి పుట్టినరోజు, ప్రతి ప్రత్యేక సందర్భాన్ని రక్తదానం ద్వారానే ప్రారంభించడం ఆయన ప్రత్యేకత. రక్తదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ఈ మహాదానానికి ప్రోత్సహిస్తున్నారు. సమాజ సేవలో తన విశేష కృషిని గుర్తిస్తూ, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి ఆయనకు డాక్టరేట్ అవార్డు లభించింది. ప్రస్తుతం ఆయన ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మానవ హక్కుల పరిరక్షణ, రక్తదాన కార్యక్రమాలు, మరియు వివిధ సామాజిక సేవలతో ఆయన సమాజంలో మంచి పేరు సంపాదించారు. నిజమైన "రక్త వీరుడు", "జీవనదాత"గా నిలిచిన డి. ఓంప్రకాష్ యువతకు ఆదర్శం. రక్తదానం ఒక మనిషి ప్రాణాన్ని కాపాడే మహా దానం అని, మనం ఇచ్చేది కేవలం రక్తం కాదు, జీవితంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని డి. ఓంప్రకాష్తెలిపారు. ఓంప్రకాష్ 49 సార్లు రక్తదానం చేయడంతో పాటు డాక్టరేట్ అవార్డు పొందడం హర్షణీయం అని,రక్తదానం, సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయంగా కూడా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని,.గైనికాడి సురేష్ తెలిపారు.

## ఎఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని కలిసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ

– రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి

– రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి





**జహీరాబాద్,అక్టోబర్15(ప్రజా జ్యోతి న్యూస్)** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గేను తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజ నర్సింహ, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥సిద్ధం.ఉజ్వల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీ లోని మల్లికార్జున ఖర్గే నివాసంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య క్షేమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భానంగా వారు మాట్లాడుతూ మల్లి కార్జున ఖర్గే శస్త్రచికిత్స అనంతరం మంచి ఉత్సాహంతో చూడటం మాలో భరోసా, విశ్వా సాన్ని ఇచ్చిందన్నారు.ఆయన త్వరగా కోలుకో వాలని కోరారు. నూతన శక్తితో త్వరలో తన చురుకైన ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని ఆశిస్తూ, వారు ఎల్లప్పుడూ మార్గదర్శక శక్తిగా ఉండాలని ఆశించారు. ఇదిలా ఉండగా మల్లి కార్జున్ ఖర్గేను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, యెన్నం.శ్రీనివాస్ రెడ్డి, కూచుకుళ్ళ.రాజేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీసీలకోసం నిరంతర పోరాటం

– బిసి రిజర్వేషన్ బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు సిపిఐ జిల్లా నాయకులు చిరంజీవి



**నారాయణఖేడ్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** బీసీల హక్కుల కోసం సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, బీసీ సంఘాల పిలుపుమేరకు ఈనెల 18న పి పిలుపునివ్వడంతో ఈ బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వివక్షత చూపుతుందన్నారు. బీసీలకు 42 శాతం ఇవ్వాలన్నా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్ల వివక్షత చూపుతుందన్నారు. ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలన్నారు.ఈనెల 18న జరిగే బీసీ సంఘాల పిలుపులో బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు కోరరు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బొడ్మట్ పల్లి చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహనికి గ్రామ తాజా మాజి సర్పంచ్ కలాలి స్వరూప దశరథ్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీడ్ ఇండియా మాస్టర్ ట్రైనర్ కొటంగారి శంకరయ్య మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ వరకు ఎదిగిన మహనీయుడు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అందుకే యుఎన్ఓ అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం మన దేశానికి గర్వకారణం అంతేకాకుండా అబ్దుల్ కలాం గారు డిఆర్డిఓ ఇస్రో వంటి వాటిలో కీలక పాత్ర పోషించి దేశ ఖ్యాతిని చాటారు.ఇటువంటి మహనీయుని వేడుకలు ఘనంగా జరుపుకోవడం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ చీలపల్లి రవిశంకర్, ఘటంగారి ఈశ్వరప్ప ,కంకర భరత్ భూషణ్, కలాలి రాజేశ్వర్ గౌడ్, కొటంగారి పాపయ్య,కొల్లపల్లి శ్రీనివాస్, తలారి మందీర్, కంకర విఠల్, బేగరీ శంకరయ్య,పాండు, నాగయ్య,కంకర చెన్నయ్య, తంప్లూరి కృష్ణ,భవాని అరుణ్,కంకర మల్లయ్య,కంకర బీరప్ప,కంకర మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం ఘనంగా పుట్టిన రోజు వేడుకలు





**నారాయణఖేడ్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా** జెడ్పీహెచ్ఎస్ హన్మంతరావుపేటలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బంగారు తల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం హన్మంతరావుపేటలో గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాసంతోష్ ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన దేశానికి అందించిన సేవలు, స్ఫూర్తిదాయక జీవితం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కలాం గారి ఆలోచనలను తమ జీవితంలో ఆచరించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుండ్లిక్, ఉపాధ్యాయులు వెంకట్రావు, భగవాన్ దాస్, విజయకుమార్, దేవి సింగ్, శ్రీకాంత్, దేవి సింగ్, సంజీవ్, అంజయ్య, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువశక్తికి డా కలాం ఆదర్శం

– యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం



**నారాయణఖేడ్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** : దేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, అక్టోబర్ 15వ తేదీన ప్రపంచ విద్యార్థుల దినోత్సవం (వరల్డ్ స్టూడెంట్ డే) వేడుకలు సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం రాయిపల్లిలో ఘనంగా జరిగాయి. యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో,యం పి పి ఎస్ రాయిపల్లి (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల) వేదికగా ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డా. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "డా. కలాం జీవితమే యువతకు ఒక గొప్ప సందేశం. సరళత, నిబద్ధత, గొప్ప కలలు కనడం... ఇవన్నీ ఆయన విద్యార్థులకు అందించిన ఆస్తి. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకోగల శిల్పులని, ఈ దినోత్సవం వారి సామర్థ్యాన్ని గుర్తుచేస్తుంది. ప్రపంచ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్య మరియు విద్యార్థుల ప్రాముఖ్యతను గుర్తించడమే ఈ దినోత్సవం యొక్క లక్ష్యం" అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు సైతం డా. కలాం బాల్యం, విద్యారంగంలో ఆయన చేసిన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అమీర్, అసద్, సంగమేశ్వర్, రెహ్మాన్, పాఠశాల ఉపాధ్యాయులు పండరి, స్రవంతి,రాజు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులను చైతన్యపరిచే దిశగా కృషి చేస్తున్న యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ సేవలను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# నిర్లక్ష్యానికి నిదర్శనం

– బాల వికాస వాటర్ ప్లాంట్‌ను పట్టించుకునేదెవరు?




**చిన్నకోదూరు, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన చిన్నకోదూరు ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన బాల వికాస వాటర్ ప్లాంట్ ఇప్పుడు శిథిలావస్థకు చేరింది. పరిశుభ్రమైన నీటిని అందించడమే లక్ష్యంగా కొన్ని సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌ను ప్రారంభించగా నిర్వహణ చర్యలు సరిగా లేకపోవడంతో ప్రస్తుతం తాగునీటి కొరత ఎదురైంది. ప్రారంభంలో పథకం బాగానే సాగినప్పటికీ రాను రాను ఫిల్టర్లు మార్చకపోవడం, తదితర సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్లాంట్ నిర్వహణ పూర్తిగా నిలిచిపోయింది. పరికరాలు కాలక్రమేణా దెబ్బతిన్నా, మరమ్మతుల కోసం దాదాపు ఎనిమిది నెలలుగా ఎవ్వరూ ముందుకు రావటంలేదు. మిషన్ భగీరథ నీరు తాగుదామన్న వాసన వస్తున్నాయని దీంతో నిత్యం తాగునీటికి ఇబ్బందులు తప్పటం లేదంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాల వికాస నీటి కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని ఎన్ని సార్లు చెప్పినా ఎవరు పట్టించుకోవటం లేదంటూ ఇప్పటికైనా ప్రజల తాగునీటి కష్టాలను గుర్తించి ప్లాంటు మరమ్మతులను చేయించి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## శబరిమలై దర్శనానికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర



**బెజ్జంకి అక్టోబర్ 15(ప్రజాజ్యోతి):** శబరిమలై దర్శనానికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర ప్రారంభమైంది. అయ్యప్ప మాల స్వీకరించిన భక్తుడు గడిపె నాగరాజు ఆధ్వర్యంలో, శబరిమలై కి సుమారు 1600 కిలోమీటర్ల మేర రెండవ సారి జరిగే పాదయాత్రలో అయ్యప్ప మాలధారులు మండలంలోని దాచారం గ్రామానికి చెందిన గాజె రాజు, గాగిల్లాపూర్ కు చెందిన కొమిరె వర్ధన్ గౌడ్, బొల్లం శ్రీధర్, దాసరి రవి, బెజ్జంకి, ఇల్లంతకుంట స్వాములు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని వేడుకుంటూ పాదయాత్ర చేస్తున్నట్లు గాజె రాజు తెలిపారు.

## శివశక్తి మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**రాయికోడ్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** రాయికోడ్ మండల శివశక్తి కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హనుమాన్ మందిరంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు అధ్యక్షతన, జహీరాబాద్ శివశక్తి ఉపాధ్యక్షుడు వెంకటేశం సమక్షంలో ఎన్నుకున్న రాయికోడ్ మండల కమిటీ అధ్యక్షుడిగా సిరూర్ గ్రామస్థుడు గణేష్, ఉపాధ్యక్షుడిగా పి.తుకారం(అల్లాపూర్),ప్రధాన కార్యదర్శిగా ఎ.బస్వరాజ్(ఇటికేపల్లి), కార్యదర్శులుగా శివశంకర్(రాయికోడ్), ప్రభు(మహాబాత్ పూర్),ఐ.చంద్రకాంత్ (రాయికోడ్), ట్రెజరర్ గా ఎం.దుర్గయ్య (మహ్మదాపూర్), సలహాదారులుగా గారెల రవికుమార్, మామిడిపల్లి విశ్వనాథ్, జి.అంజయ్య ను ఎన్నుకున్నారు.

## పోషణపై చైతన్యమే లక్ష్యం

ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం



**చిన్నకోదూరు, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** ఆరోగ్యవంతమైన సమాజం కోసం పోషణపై చైతన్యమే తమ లక్ష్యమని సీడీపీఓ శారద, ఎంఈవో యాదవరెడ్డి తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతులిత ఆహారం తీసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోషకాహార లోపం కారణంగా పిల్లలు, గర్భిణీలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రతి కుటుంబం రోజువారీ ఆహారంలో కూరగాయలు, పండ్లు, పప్పులు తప్పనిసరిగా చేర్చాలని సూచించారు. పోషణాభియాన్ లో భాగంగా బాలల ఆరోగ్యం, గర్భిణీ, బాలింతల పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సలీం, అంగన్వాడీ సూపర్వైజర్ మహాలక్ష్మి, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ మెంటర్ ఉపాధ్యాయురాలుగా రజిత ఎన్నిక

– మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేత

– హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు




**దుబ్బాక ప్రతినిధి , అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిన్న జరిగిన మనక్ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తమ మెంటర్ 2025 పురస్కారాన్ని దుబ్బాక పట్టణంలోని జె డ్పి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు బి. రజిత అందుకున్నారు. నిన్న మంగళవారం రోజున బేగంపేటలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తం కుమార్ రెడ్డి ఆమెకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉత్తమ మేటర్ 2025 పురస్కారాన్ని అవార్డు ను అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు మరింత విద్యా నైపుణ్యాన్ని అందించేందుకు కృషి చేస్తారని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ... నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 ఉత్తమ ఇంటర్ అవార్డు మా స్కూల్ ఉపాధ్యాయులైన రజిత గారికి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపాల్, ఉపాధ్యాయులు స్వప్న, పద్మ, రామచంద్ర%శ్రీ%, నాగేశ్వర్ రావు, మంజుల, గాయత్రి, ఉమా, నాగరాణి, రమాదేవి, రజిత, సదాలక్ష్మి, సవిత, ఈశ్వర్, గణేష్, రవి, జనార్దన్ రెడ్డి, తదితరులు వారిని అభినందించారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

– సిద్దార్థ కాన్సెప్ట్ స్కూల్లో చిత్రపటానికి పూలమాలు

– అబ్దుల్ కలాం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

– ట్రెస్మా దుబ్బాక మండల అధ్యక్షులు రవీందర్

**దుబ్బాక ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)**అబ్దుల్ కలాం ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ట్రెస్మా దుబ్బాక మండల అధ్యక్షులు రవీందర్ అన్నారు. బుధవారం రోజున సిద్దార్థ కాన్సెప్ట్ స్కూల్లో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... భారతదేశ రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు విద్యార్థులకు వివరించి భవిష్యత్తులో విద్యార్థులు కూడా అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందు ఉండాలని దిషానిర్ధేశం చేశారు. అబ్దుల్ కలాం వినయపూర్వకమైన ప్రారంభం, శాస్త్రీయ విజయం మరియు అంకితభావంతో కూడిన ప్రజా సేవ, అతనికి "భారతదేశ క్షిపణి మనిషి" మరియు "ప్రజల రాష్ట్రపతి" బిరుదులను సంపాదించిపెట్టిందని, రామేశ్వరంలో జన్మించిన ఆయన భారతదేశ అంతరిక్ష మరియు క్షిపణి కార్యక్రమాలలో కీలక వ్యక్తి అయ్యాడన్నారు. దేశం యొక్క మొట్టమొదటి ఉపగ్రహ ప్రయోగ వాహనం మరియు గైడెడ్ క్షిపణుల అభివృద్ధికి గణనీయంగా దోహదపడ్డాడు. తరువాత ఆయన 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారని ,ఆ తర్వాత ఆయన బోధన, రచన మరియు ప్రజాసేవ పట్ల తనకున్న మక్కువకు తిరిగి వచ్చారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయన ఆశ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో టూ కే రన్ విజయవంతం

- వ్యాయమంతో శారీర ధృఢత్వం పెరుగుతుంది
- విద్యార్థులకు సూచనలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి





**తాండూరు అక్టోబర్ 15 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల యందు నిర్వహించిన టు కే రన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని పాఠశాల ప్రిన్సి పాల్ శ్రీనివాస్ రావ్ పేర్కొ న్నారు. బుధవారం రోజు పాఠశాల ప్రణాళికలో భాగంగా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ ను పురస్కరించుకొని ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమా నికి తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పాఠశాల డీన్ ముఖ్య అతిథి హాజరు అయ్యారు. ఈ సందర్బంగా పాఠశాల క్యాంపస్ నందు ప్రారంభం అయినా 2కే రన్ కార్యక్రమం విలియ మూన్ పాఠశాల వరకు కొనసాగినట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెల్లడించారు. ఇట్టి 2కే రన్ కార్యక్రమంలో పట్టణానికి చెందిన వాకర్స్ బృందం, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ రాష్ట్ర ప్రధాన దారా సింగ్,పతంజలి యోగా బృందం సభ్యుడు డాక్టర్ వెంకట్ సుబ్బయ్య, పాఠశాల డీన్ ఆర్.కె.ప్రభాకర్ రావు, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ విజయ్ వెస్లీ, పిఈటిలు విజయ్ భాస్కర్, ఉప్పరి వెంకటేశం, ఎఓ మురళీ మనోహర్ రెడ్డి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కొడంగల్ బంద్‌కు సహకరించండి

- బంద్‌కు సహకరించాలని ఎస్సై జివి. సత్యనారాయణకు కెడిపి జెఎసి వినతిపత్రం
- కేడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు




**కొడంగల్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపునకు నిరసనగా కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కోడంగల్ బంద్ కు పిలుపునిస్తున్నామని కేడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబులు తెలిపారు, బుధవారం ఎస్సై జివి సత్యనారాయణకు కెడిపి జెఎసి నాయకులు వినతి పత్రం అందించి సహకరించాలని కోరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నిర్వహించే బంద్ కు ప్రజలందరూ స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు, కోడంగల్ లోని మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు తరలించడం సరైంది కాదన్నారు, కోడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా చేస్తామని చెప్పడంతో కోడంగల్ ప్రజలు అభివృద్ధిపై అనేక ఆశలతో ఎదురు చూశారన్నారు, విద్యాలయాలను తరలిస్తున్నట్లు వస్తున్న వార్తలతో కొడంగల్ ప్రజలు నిరాశలో ఉన్నారన్నారు, కోడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం అనేక రంగాలలో అభివృద్ధి చెందుతుందని అనేక ఆశలతో ఎదురు చూశారన్నారు, విద్యాలయాలను తరలిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, కోడంగల్ అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాలయల తరలింపును వెనక్కి తీసుకోవాలన్నారు, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎం గౌసన్. శాంత్ కుమార్. రమేష్ బాబు.రవి నాయక్. పవన్ లహోటి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా నగర్‌లో వాటర్ లైన్ లీకేజ్‌పై వెంటనే చర్యలు తీసుకోండి

- అధికారులకు ఆదేశం కార్పొరేటర్ సామల హేమ



**సికింద్రాబాద్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** సీతాఫల్‌మండి ఇందిరా నగర్ రోడ్ నెం.3 వద్ద వాటర్ లైన్ లీకేజ్ కారణంగా మంచినీరు కలుషితం అవుతోందన్న విషయాన్ని స్థానికులు తెలిపిన నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని అధికారుల తో కలిసి సమస్య ను కార్పొరేటర్ హేమ పరిశీలించారు. వాటర్ లైన్ సమీపంలో కరెంట్ పోల్ ఉండటంతో మరమ్మత్తు పనులు త్వరగా చేయటానికి ఇబ్బందులు కలిగుతుంది అని వాటర్ వర్క్స్ అధికారులు కార్పొరేటర్ కు తెలిపారు. దీంతో ఎలక్ట్రిసిటీ శాఖ అధికారుల తో మాట్లాడి కరెంట్ పోల్‌ను కాస్త పక్కకు మార్చేలా సూచనలు ఇచ్చాన హేమ. లీకేజీని సత్వరంగా సరిచేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు స్థానికుల కు భరోసా ఇచ్చారు. త్వరితగతిన సమస్య పై స్పందించిన కార్పొరేటర్ సామల హేమ కు, అధికారుల కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు





- పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా
- మంత్రుల సమీక్షలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15(ప్రజాజ్యోతి) :** ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 1 .52 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 3,84,800 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని , ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డీఓ శ్రీనివాస్, డీఎస్ఓ సుదర్శన్, సివిల్ సప్లైస్ డీఎం మోహన్ కృష్ణ,, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, డీసీఓ నాగార్జున, లీగల్ మెట్రోలజి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ సారంగా పాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ కమిటీల సమన్వయంతో వార్డు అధికారులు పనిచేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తాండూరు అక్టోబర్ 15 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణంలో నివాసం ఉంటున్న పేద కుటుంబాలకు చెందిన అరులందరికి కూడ ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చెప్పారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని సమ్మద్ పంక్షన్ హాల్ నందు పట్టణానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలు సొంత ఇంటిని నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల సహాయం చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అరులైన వారికీ మంజూరు పత్రాలు కూడా పంపించేస్తున్నామని చెప్పారు. అంతే కాకుండా పట్టణ శివారులో నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తిచేసి అరులకు పంపిణీ చేస్తామని చెప్పారు. పట్టణంలోని 36 వార్డులలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అరులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వార్డు అధికారులు, మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నారు.





ప్రజాజ్యోతి ఎఫెక్ట్

## ముకుందాపూర్‌లో ఎంపీవో యాదయ్య పర్యటన


ప్రజాజ్యోతి

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లు వస్తే పంచాయతి కార్యదర్శికి డబ్బులు ఇవల్సిందే

**యాలల్ అక్టోబర్ 15(ప్రజాజ్యోతి) :** యాలాల మండలం ముకుందాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇండ్ల బిల్లు వస్తే డబ్బులు ఇవ్వాల్సిందే అని ప్రజా జ్యోతి దిన పత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు. పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి చేస్తున్న పనితీరుపై బుధవారం నాడు మండల పంచాయతీ అధికారి పర్యటించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పనులను పరిశీలించారు.మురుగు కాలువలను తానే స్వయంగా సపాయి కార్మికులతో శుభ్రం చేయించిన ఎంపీవో యాదయ్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మండల ప్రజలు ఎవరు కూడా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వస్తే ఎవరికి కూడా డబ్బులు ఇవ్వరాదనీ ఎటువంటి సర్టిఫికెట్ అవసరమైన డబ్బులు ఇవ్వరాదనీ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే పై అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే శాఖా పరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అదేవిదంగా బుధవారం యాలాల మండలం అచ్చుతాపూర్ గ్రామంలో రోడ్డు సమస్యలు గ్రామ పెద్దలతో చర్చించి పరిష్కరించనైనదని జక్కెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులని పరిశీలించారు.





## అల్లాపూర్ పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్ రద్దు చేయాలి

- తాండూర్ ఎంపీడీవోకు అల్లాపూర్ ప్రజల వినతి






**తాండూరు అక్టోబర్ 15 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనాథ్ డిప్యుటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని అల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు తాండూరు ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ గ్రామంలో సక్రమంగానే విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఎందుకు డిప్యూటేషన్ పై బదిలీ చేశారని ప్రశ్నించారు. ప్రతి సారీ కొత్త వారిని గ్రామ పంచాయతీ కార్యదర్శి గా నియమించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్రామములో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించిన సమయానికే డిప్యూటేషన్ పై బదిలీ చేస్తే ఎలా అని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి మా పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్ ఆర్డర్ ను రద్దుచేసి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అల్లాపూర్ గ్రామంలోనే కొనసాగే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## స్వదేశీ జాగరణ మహోత్సవంలో పాల్గొన్న పరిగి స్వదేశీ జాగరణ్ మంచ్ నాయకులు




**పరిగి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని బసంత్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన స్వదేశీ జాగరణ మహోత్సవ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ స్వదేశీ జాగరణ్ మంచ్ నాయకులు హజరై ప్రసంగించారు. విదేశీ వస్తువుల బహిష్కరణ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని అన్నారు. దేశంలో స్వదేశీ జాగరణ ఉద్యమం ప్రతి వ్యక్తికి చేరే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి వ్యక్తి స్వదేశీ వస్తువులను వాడడం వల్ల విదేశీ కంపెనీలు తట్టా బుట్టా సర్దుకుని పారిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విభాగ్ కన్వీనర్ వేముల ప్రభాకర్ రెడ్డి, పరిగి అసెంబ్లీ కన్వీనర్ కోస్గి కృష్ణ, పరిగి పట్టణ కన్వీనర్ దోమ శ్రీశైలం, ప్రచార్ ప్రముఖ్ పర్షమోని బాబు, సభ్యులు నరసింహ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాలాల మండల మహిళా నిరుద్యోగులకు అవకాశం

- యాలాల కాస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలో అవకాశం



**యాలాల్ అక్టోబర్ 15(ప్రజాజ్యోతి) :** యాలాల మండల కేంద్రం లోని కాస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల లో నిరుద్యోగ మహిళా అభర్థులు రెండు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని యాలాల మండల విద్యాధికారి రమేష్ తెలిపారు.మండల విద్యాధికారి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం లోని కాస్తూర్భా బాలికల పాఠశాల లో హెడ్ కుక్ ఒక పోస్ట్ మరియు హెడ్ డే వాచ్ ఉమెన్స్ ఒక పోస్ట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ మేరకు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభర్థులు యాలాల మండల అభర్థులై ఉండాలి. వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య కలిగి ఉండాలి. పదవ తరగతి పాసై ఉండాలి.అరత కలిగిన అభర్థులు ఈ నెల 27 వరకు మండల కేంద్రం లోని కాస్తూర్భా బాలికల పాఠశాల లో దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాధికారి రమేష్ తెలిపారు.

## విద్యుత్ వినియోగ దారులు పెండింగ్ కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- బిల్లులు చెల్లించని వినియోగదారుల విద్యుత్ కనెక్షన్ ఎలాంటి నోటీసులు లేకుండా కట్ చేయబడున




**యాలాల్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** యాలాల మండల కేంద్రంలోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అధికారులు ఒక ప్రకటన లో మండల ప్రజలకు ఎవరైనా విద్యుత్ వినియోగ దారులు వేసారియొక్క బోర్ మరియు ఇంటి కరెంట్ బిల్లులు పెండింగ్ లో ఉంటే వెంటనే మీ ఫోన్‌లో ఉన్నటువంటి అప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించాలని యాలాల లైన్ మెన్ రామ హరిప్రసాద్ తెలిపారు.వారు బిల్లులు చెల్లించని వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ కనెక్షన్ కట్ చేయబడునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారులు వెంటనే తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.

## రంగాపూర్‌లో అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ..!

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, అక్టోబర్ 15(ప్రజాజ్యోతి) :** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, నవపేట రవీందర్ గౌడ్, జింకల జంగయ్య, జ్ఞానేశ్వర్, గబ్రు నాయక్, శ్రీను నాయక్, రూప్సింగ్, మాజీ సర్పంచ్ రాజు, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 15,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం అరవింద్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణిపేట లో 13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్







కుమార్.ఈ కార్యక్రమంలో డిఈఓ రాము,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్,ఏఈ ధనుంజయ్, పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు అమర్నాథ్ రెడ్డి ,శేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ తిరుపతి,బాలే శంకర్,మాజీ కౌన్సిలర్ లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎంపికైన డిఎస్పి లను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్, అక్టోబర్ 15,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కు చెందిన అభ్యర్థులు ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో డిఎస్పి (డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్) హోదాకు ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభ లు బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను కలవగా ఈ సందర్భంగా ఎస్పీ వారిని శాలువాతో సన్మానించి



అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని పేర్కొన్నారు. విధి నిర్వాహణలో నిష్పక్షపాత%శీ%గా ఉంటూ క్రమశిక్షణ తో , సేవాభావం తో ప్రజల కు సేవ చేస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమంగా రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 15,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం 36వ వార్డులో 36 లక్షలతో సీసీ డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు





గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ కమిషనర్ స్పందన,డిఈ ఆనంద్,ఏఈ అనిల్,టీపీఓ శ్రీకర్,ఏఓ శ్రీనివాస్ గౌడ్,చెట్పల్లి సుధాకర్ ,పవన్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లు, నాయకులు మహిళలు యూత్ నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు

## అల్ఫోర్స్ లో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 15( ప్రజాజ్యోతి)
స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడారు. అబ్దుల్ కలాం భారతదేశానికి అందించిన సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డాయని పేర్కొన్నారు కలాం




నీ జీవితానికి సలాం" "కలాం భావి భారతానికిప్రతీక"బీ నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా నూతన ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సమీక్షా

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే.రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా వానాకాలం పంట కొనుగోలు కు అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు.గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్






యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు, బోనస్ 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూజిల్లాలో వానాకాలంలో 2 లక్షల 75 వేల ఎకరాల్లో వరి పంట సాగు అయిందని, మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇదివరకే సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, సరిపడా గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయి లను తక్షణమే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ, రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 15( ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవలేబుల్ స్కీం కింద పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలనిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగర రజినీకాంత్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పరపు సురేశ్ లు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 180 కోట్ల బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయి డబ్బులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థుల తల్లిదండ్రులతో కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని సందర్భంగా హెచ్చరించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన పాఠశాలల యాజమాన్యాల నిర్వహణ ఖర్చులు పెరిగి




ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్ నగర అధ్యక్షుడు పులిపాక సాయికుమార్ జిల్లా సహాయ కార్యదర్శి కండె రాజు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అసంపల్లి వినయ్. జిల్లా సహాయ కార్యదర్శి బొగేశ్, నాయకులు రోహిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా,నాన్న లేని అనాధను చేసావా....

చొప్పదండి, అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):
లోకం పోకడ తెలియని అమాయక బాలుణ్ణి అమ్మా, నాన్నలు లేని అనాధను చేసాడు ఆ భగవంతుడు. చదువులో, ఆటపాటల్లో అన్నింట ముందుండే విద్యార్థి ప్రస్తుతం దిక్కులేనివాడయ్యాడు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. తన తండ్రి దీకొండ అశోక్ గత ఆదివారం రోజున హార్ట్ ఎటాక్ తో మరణించడంతో ఒంటరిగా మిగిలాడు. గత మూడు సంవత్సరాల క్రితం తన తల్లి ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో మరణించింది. మూడు సంవత్సరాల నుండి అన్ని తానై కొండంత ఆశతో కంటికి రెప్పలా చూసుకున్న తండ్రి కనుమూయడంతో బాలుని వేదన వర్ణనాతీతంగా ఉంది. అంతకుముందే గత ఐదు సంవత్సరాల క్రితం తాత మరణించగా, ఒక సంవత్సరం క్రితం నానమ్మ మూత్రపిండాల వ్యాధి తో మృతి చెందారు. నాకు దిక్కెవరు అంటూ బాలుడు ఏడుస్తుంటే అక్కడి స్థానికులు కంటతడి పెట్టారు. ఇంకా విషాదం ఏమిటంటే ఆ బాలుడు ఒకే ఒక కిడ్నీతో ఉండడం. ఆ బాలుడికి ఇన్ని కష్టాలు దేవుడు ఎందుకు పెట్టాడో, ఆయన



లీలలు ఏమిటో అర్థం కావు. ఎవరైనా దాతలు గాని, ప్రభుత్వం గాని, స్వచ్ఛంద సేవా సంస్థలు గాని బాలుని ఆదుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 15
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి మొట్లపల్లి కిష్టంపేట్ గ్రామాల్లోని ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎంపీడీవో పూర్ణచందర్రావు బుధవారం రోజున లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య గ్రామ సెక్రెటరీలు మహేందర్ రెడ్డి భాగ్యలక్ష్మి రాజేంద్రప్రసాద్ లతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు






## క్యాట్ ఫలితాల్లో సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

వేములవాడ, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):
వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు క్యాట్ ఫలితాలలో తమ ప్రతిభను చాటారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినటువంటి క్యాట్ పరీక్షలు వేములవాడకు సంబంధించిన విద్యార్థులు క్యాట్ లెవెల్ కి సెకండ్ కి ఎంపికయ్యారు. ఈ సనర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్ర కుల రాజు, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ అంజయ్య, ఇంచార్జ అరుణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్,అక్టోబర్ 15,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల కాలని నూకపల్లి లో అభివృద్ధి



పనులను మున్సిపల్ అధికారులు,జగిత్యాల పట్టణ నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.అర్బన్ హౌసింగ్ కాలనీ శివారు లో జగిత్యాల డంపింగ్ యార్డు ను పరిశీలించి,డంపింగ్ యార్డు వద్ద నిర్మించే ప్రహారీ నిర్మాణం పనులు పరిశీలించి డంపింగ్ యార్డు వద్ద అకాల వర్షాలు,వరద ప్రభావ ప్రాంతాలలో కల్వర్టు, పైప్ లైన్ ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించి,డంపింగ్ యార్డు కు ప్రభుత్వం కేటాయించిన 12 ఎకరాల స్థలానికి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా హద్దుల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ లు మిలింద్, ఆనంద్,ఏఈ అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది,నాయకులు అడువాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి ధర్మపురి అరవింద్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 15,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ పుప్పాల రామచంద్రం దశదినకర్మ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తో కలిసి పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శులు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన ఉండాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)
గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో




మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృధా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి నివాళి అర్పించిన సిటీ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :



దేశ ఖ్యాతిని విశ్వ అవనికపై నిలిపిన గొప్ప దార్శనికుడు అసాధ్యమన్న స్వప్నాన్ని సుసాధ్యముగా సాకారం చేసిన నిత్య సాధకుడు కలలు కని వాటిని నిజం చేసుకోవడానికి ,జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి, కలలే జీవితాన్ని



ముందుకు నడిపిస్తాయన్న తాత్వికుడు, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిస్తూ పూలమాలతో ఘనంగా ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఫరీద్ సయ్యద్ మహమ్మద్ సయ్యద్ మురాజ్ మహమ్మద్ రబ్బాని భాయ్ మహమ్మద్ మజీద్ భాయ్ చంద్రశేఖర్ కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## పలు సమస్యలపై కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్15(ప్రజా జ్యోతి)

నియోజక వర్గంలో పలు సమస్యలపై సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను బుధవారం కలిసినారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు గురించి, కొనుగోలు సెంటర్లో రైతులు ఎక్కడ నష్టపోకుండా చూడవలసిన బాధ్యత అధికారుల మీద ఉంచాలని, దినికి మీ



సహకారం కావాలని,ఆయనకు విన్నవించారు. రైతు పండించిన ధాన్యం దళారుల దగ్గర ఏ ఒక్క రైతు కూడా మోసపోకుండా కాటా దగ్గర గాని,రేటు దగ్గర గాని,బస్తాల దగ్గర ఎక్కడ కూడా రైతు ఇబ్బంది పడకుండా చూడాలని, అనుకోని అకాల వర్షాలు పడుతున్న తరుణంలో రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు ముందే ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తున్న నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇల్లు సమస్యలపై బిల్స్ గురించి కొన్ని కొన్ని గ్రామాలలో కట్టుకోకుండా మిగిలిపోయిన ఇండ్లను, లబ్ధిదారులు ఆమోదంతో మళ్లీ వాటిని మార్పు చేసి కొత్తవారికి ఇచ్చే విధంగా ప్రణాళిక చేపట్టాలని తెలియజేశారు. ఇలా చేయటం వలన కొత్తవారికి ఇందిరమ్మ ఇల్లు లభించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు బలమైన ఆహారం తీసుకోవాలి

గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

ముదిగొండ అక్టోబర్ 15( ప్రజా జ్యోతి )

గర్భిణీలు బలమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించగలుగుతారని ముదిగొండ




మండల ప్రాథమిక వైద్యాధికారిని అరుణాదేవి అన్నారు. మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో మండల స్థాయిలో అంగన్వాడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ మహ కార్యక్రమంలో పాల్గొని వైద్యాధికారిని మాట్లాడుతూ గర్భిణీలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైద్య శాలలో పరీక్షలు చేయించుకోవడంతో పాటు, మండల వైద్యాధికారులను సంప్రదించి వారి సూచనలు సలహాలు పాటించి అప్పుడే ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడే బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ బలంగా, దృఢంగా ఉంటారన్నారు. గర్భిణీలు, పిల్లల తల్లులు తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తల గురించి వైద్యాధికారిని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, అన్న ప్రసన్న కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అశోక్,ఏసీడీపీఓ శారద శాంతి, సూపర్వైజర్లు ఉమారాణి, గోపమ్మ, రాజకుమారి, మాది ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి,మాజీ సర్పంచ్ సామినేని రమేష్,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించండి సారూ....

### పాఠశాలకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :

పాఠశాలకు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నామని. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని చిన్నవెంకటగిరి ఉన్నత పాఠశాల విద్యార్థులు వేడుకుంటున్నారు.మొత్తం 200 మంది విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలో 50 నుండి 70 మంది విద్యార్థులు కోట నారాయణపురం, ఇందిరమ్మ కాలనీ ఫేస్ వన్ -ఫేస్ టూ, మహాలక్ష్మి వెంచర్ పరిసర ప్రాంతాల నుండి ప్రతి రోజు పాఠశాలకు వస్తుంటారు.అయితే ఆయా ప్రాంతాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో స్కూల్ కి రావాలంటే విద్యార్థులు నానా ఇబ్బందులూ పడుతున్నారు..అత్యధిక మంది విద్యార్థులు రహదారుల వెంట వచ్చిపోయే ద్విచక్ర వాహనదారుల సహాయం కోరుతూ పాఠశాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులు దాపురించాయని,బస్సు సౌకర్యం లేక అనేక మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే



తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను పాఠశాలకు పంపించాలంటే భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నారు.తమ పిల్లలు పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఆపేస్తున్నారని వాపోతున్నారు.పై చదువులకు నోచుకోవడం లేదని అంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని వేడుకుంటున్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి : అదనపు డిఆర్డిఓ రవి

పాల్వంచ(రూరల్) అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):

మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని అదనపు డిఆర్డిఓ రవి సూచించారు.నారాయణరావుపేట ఎస్సీ కాలనీలో గ్రామపంచాయతీ పరిధిలో హామీ పథకం కింద శిక్షణ కాలంలో రోజుకు రూ.307 చొప్పున వేతనం కూడా అందజేస్తున్నట్టు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఎల్ఆర్పి దార రాజారత్నం,ఎస్బిఎం కన్సల్టెంట్ రేవతి, ఏపీవో పోరండ్ల రంగా,శిక్షకురాలు దామర్ల చేసిన కుటుంబాలకు "ఉన్నతి" కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి మహిళలు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా





భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాలకు "ఉన్నతి" కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి మహిళలు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.100 రోజులు పూర్తి చేసిన కుటుంబాలకు ఉపాధి సునీత,కార్యదర్శి నవీన్,క్షేత్ర సహాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ(రూరల్) అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):
మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని అదనపు డిఆర్డిఓ రవి సూచించారు.నారాయణరావుపేట ఎస్సీ కాలనీలో గ్రామపంచాయతీ పరిధిలో భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి బలోపేతం కావాలని సూచించారు.100 రోజులు పూర్తి చేసిన కుటుంబాలకు ఉపాధి హామీ పథకం కింద శిక్షణ కాలంలో రోజుకు రూ.307 చొప్పున వేతనం కూడా అందజేస్తున్నట్టు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఎల్ఆర్పి దార రాజారత్నం,ఎస్బిఎం కన్సల్టెంట్ రేవతి, ఏపీవో పోరండ్ల రంగా,శిక్షకురాలు దామర్ల సునీత,కార్యదర్శి నవీన్,క్షేత్ర సహాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైమ్ రికార్డ్

### 148.03 లక్షల మెట్రిక్ టన్నులతో ధాన్యం ఉత్పత్తి

### రైతులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపండి

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి

డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ సచివాలయంలో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సంబంధాల శాఖ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పలువురు మంత్రులు కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రం ధాన్యం దిగుబడిలో చరిత్రాత్మక రికార్డు సృష్టించిందని తెలిపారు. భారతదేశ చరిత్రలోనే అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదైందని, ఇది రైతుల కష్టానికి నిదర్శనమని అన్నారు. అధిక దిగుబడి దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.
కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, రవాణా వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు ఎక్కడా నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు వివరాలను వెంటనే నమోదు చేసి, 48 గంటల లోపు రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం తరలింపు, నిల్వ ,మిల్లర్లతో సమన్వయం విషయంలో జిల్లా స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అవసరమైతే మౌలిక సదుపాయాల కల్పన కోసం అదనపు ఖర్చులకు వెనుకాడ రాదన్నారు,. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు కూడా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.
గడిచిన యాసంగి సీజన్లో కలెక్టర్ల సమన్వయంతో సత్ఫలితాలు సాధించామన్నారు. ఈ వానాకాలంలో అధిక దిగుబడి దృష్ట్యా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ లతో కలిసి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొనగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వానాకాలం ధాన్యం కొనుగోళ్లను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం కల్పించామని తెలిపారు.
జిల్లాలో మొత్తం 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, సుమారు 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగవచ్చని అంచనా వేశామని వివరించారు.
రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాల వద్ద తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, తడిపరీక్ష పరికరాలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించేందుకు రవాణా వసతులు, నిల్వ గోదాములు, మిల్లర్లతో సమన్వయం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపే చెల్లింపులు జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ వానాకాలం కొనుగోళ్లు రైతులకు సౌకర్యవంతంగా, పారదర్శకంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్, రవీంద్ర లతోపాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారిని రుక్మిణి , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పరారీలో ట్రాన్స్ ఫార్మర్ లోని కాపర్ తీగలను కొల్లగొట్టిన దొంగ

జూలూరుపాడు అక్టోబర్ 15 ప్రజా జ్యోతి

2010 సంవత్సరంలో జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాలలో రైతులు తమ వ్యవసాయ సాగు కొరకు ఏర్పాటు చేసుకున్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ కాయిల్స్ తీగలను దొంగలు అపహరించుకుపోయినారని అప్పటి జూలూరుపాడు అసిస్టెంట్ ఇంజనీర్ కడియాల కృష్ణార్జునరావు ఫిర్యాదు పై,అప్పటి జూలూరుపాడు %హాఘా% కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా,తమ్మయ్య నాయుడు శ్రీరామ్,తండ్రి పేరు చంద్రశేఖర్,యాదవ,లారీ క్లీనర్,అశోక్ నగర్ కాలనీ, కొత్తగూడెం అను అతను కాపర్ కాయిల్స్ దొంగతనం చేసినాడని తెలిసినది.సదరు వ్యక్తిని జూలూరుపాడు పోలీస్ వారు రిమాండ్కు పంపడం జరిగినది. కొద్ది రోజులు జైలు జీవితం గడిపి ఆ తర్వాత బెయిల్ పై రిలీజ్ అయిన తమ్మయ్య నాయుడు శ్రీరామ్ కోర్టు నిబంధనల ప్రకారం కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. కోర్టు నిబంధనలను ఉల్లంఘించిన క్రమంలో తమ్మయ్య నాయుడు శ్రీరాంపై కొత్తగూడెం అదనపు %జీఖీజవీ% కోర్టు సెక్షన్ 82,83 సి.ఆర్.పి.సి ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇతడి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే జూలూరుపాడు పోలీస్ స్టేషన్, %హాఘా% గారికి నేరుగా గాని, 8712682041 అనే నెంబర్ కి ఫోన్ చేసి గాని తెలియజేయాలని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధావత్ రవి ఈ సందర్భంగా కోరారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు

ముదిగొండ అక్టోబర్ 15( ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని ముదిగొండ, వనం వారికిష్టాపురం గ్రామాల్లో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి



టీకాలను పశు వైద్య అధికారి అశోక్ సిబ్బంది తో పంపిణీ చేశారు. గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమం నవంబర్ 14 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు తప్పకుండా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## రోడ్లను కమ్మేసిన కంపచెట్లు

- **పిచ్చిచెట్లతో మూసుకపోయిన చిమ్మపూడి, జీకే బంజారా, రహదారి**
- **పలుచోట్ల ప్రమాదకరంగా ప్రయాణం**
- **ఆందోళనలో వాహనదారులు**

రఘునాథపాలెం ప్రజా జ్యోతి

రఘునాథపాలెం: మండలంలోని పలు చోట్ల రహదారులపై ప్రయాణం ప్రమాదాలకు కారణమవుతోంది. చిమ్మపూడి నుంచి జీకే బంజారా, వి ఆర్ బంజర మీదుగా వెళ్లే రహదారి పిచ్చి చెట్లు, కంపతో మూసుకుపోయినా అధికార యంత్రాంగం స్పం దించడం లేదు. రోడ్లను కమ్మేసిన కంపచెట్ల,పిచ్చి మొక్కలు వల్ల విద్యార్థులు, రోడ్డు మార్గాన



పాఠశాలకు వెళ్లాలంటే భయపడుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు, వెళ్లే మార్గాన ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ రహదారి మీదుగా వందల సంఖ్యలో వాహనాలు, బస్సు ప్రయాణించాలన్న ప్రమాదకరంగా , రోడ్డు వెంట పిచ్చిచెట్లు, కంప అలుముకున్నాయి. దీంతో రహ దారి మూసుకుపోయి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు.రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన కంపలు ఎదురుగా వచ్చే వాహనాలను కనిపించకుండా చేస్తాయి, దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి వెంటనేదీనికి తక్షణ పరిష్కారంగా, సంబంధిత అధికారులు వెంటనే కంపచెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో ప్రజలకు మరింత చేరువుగా సమాచారం

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి

విద్యార్థులకు, ప్రజలకు ,అటు గ్రామస్తులకు మరింత సమాచారం క్షణాల్లో తెలుసుకోవాలంటే ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు అందుబాటులోకి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్లో ఇండియన్ టెలికం సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కర రావు బృందం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు మరింతగా గ్రామాల్లోకి వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు, మండలానికి, పంచాయతీని పైలెట్



ప్రాజెక్టుగా ఎన్నుకొని నెట్వర్క్ ను మరింతగా ప్రజల్లోకి వెళ్లే విధంగా కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలను మరింత చేరువయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ప్రధానంగా యువత ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్ళకుండా చేతిలో మొబైల్ ఫోన్ నెట్వర్క్ ఉంటే దేశంలో జరిగే ప్రతి విషయాన్ని కరెంట్ అఫైర్స్ ను తెలుసుకునే అవకాశం ఉంటుందని తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పంచాయితీలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను అందజేసి ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లే విధంగా తగు ఏర్పాటు %జూ%చేయాలన్నారు. తొలుత కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఎస్ డైరెక్టర్ ఎం అరవింద్, ఐ టి ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ జి గణేష్ కుమార్, ఏటీఎం జి సుభాష్, ఎస్ డి ఈ సక్రు, ఎంఆర్డివి శివరాంజి పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

మొదటిపేజీ తరువాయి..

చెల్లించనుండగా.. సింగరేణి మినహా మిగతావారికి దసరా సమయంలోనే అందించారు. ఇక సింగరేణి కార్మికులకు వారి ఖాతాల్లో ఎల్లుండి నిధులు జమ కానున్నాయి. సింగరేణి ఉద్యోగులకు లాభాల్లో వాటాను పంచుతున్నారు. లాభాల్లో వాటా సింగరేణి అధికారులకు పంచుతుండగా దీపావళి బోనస్‌ను కార్మికులు మాత్రమే పొందుతున్నారు. గడిచిన సంవత్సరం కనీసం వంద హాజర్లు ఉన్న వారి కార్మికులందరికీ దీపావళి బోనస్ అందనుంది. దేశంలోని బొగ్గు పరిశ్రమల కార్మికులందరికీ రూ. 1,0,300 చొప్పున చెల్లించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగానే దసరా పండుగ ముందు కోలిండియా కార్మికులకు బోనస్ చెల్లించారు. అయితే గతేడాది రూ.93,750 చొప్పున బోనస్ చెల్లించగా.. ఈసారి 1,03,000 చొప్పున చెల్లించేందుకు బొగ్గు గనుల యాజమాన్యాలు నిర్ణయించాయి. సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్.. లాభ నష్టాలతో సంబంధం లేకుండా చెల్లించాల్సి ఉంటుంది.

## జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## గూగుల్‌తో మల్లారెడ్డి కాలేజీల ఒప్పందం

### డిజిటల్ క్యాంపస్ ఆన్ గూగుల్ క్లౌడ్ ప్రారంభం

హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): హైదరాబాద్ లో ప్రముఖ విద్యాసంస్థల గ్రూప్ మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజం గూగుల్‌తో భారతదేశంలోనే అతిపెద్ద డిజిటల్ భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 'డిజిటల్ క్యాంపస్ ఆన్ గూగుల్ క్లౌడ్' పేరుతో ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బుధవారం ఘనంగా ప్రారంభమయింది. ఈ భాగస్వామ్యం ద్వారా 50 వేల మంది విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలు, %**×% ఆధారిత విద్యా పద్ధతులు, ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు అందుబాటులోకి



రానున్నాయి. ఈ కార్యక్రమం తెలంగాణ విద్యా రంగంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికిందని మల్లారెడ్డి గ్రూప్ ప్రకటించారు. మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి 'డిజిటల్ క్యాంపస్ ఆన్ గూగుల్ క్లౌడ్'ను అధికారికంగా ప్రారంభించారు. "డిజిటల్ టెక్నాలజీని విద్యా రంగంలోకి తీసుకురావడం ద్వారా తెలంగాణ యువత సాంకేతికంగా మరింత బలోపేతమవుతుంది. ఇలాంటి భాగస్వామ్యాలు దేశ అభివృద్ధికి కీలకం" అని గవర్నర్ అన్నారు. ఈ కార్యక్రమంలో 50 వేల మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. గూగుల్ లోగోతో రూపొందించిన 50 వేల బెలూన్లు ఆకాశంలోకి వదిలి, ఈ భాగస్వామ్యాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. మల్లారెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ భాగస్వామ్యం తెలంగాణలో మొట్టమొదటిసారి గూగుల్‌తో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నట్లు మల్లారెడ్డి గ్రూప్ అధినేతలు తెలిపారు. గూగుల్‌తో కుదిరిన ఈ భాగస్వామ్యం భారతదేశంలోనే అతిపెద్ద డిజిటల్ ఒప్పందంగా నిలవనుంది. విద్యార్థులకు గూగుల్ క్లౌడ్ ఆధారిత సాంకేతిక శిక్షణ, %**×%, మెషిన్ లెర్నింగ్ వంటి అధునాతన కోర్సులు అందుబాటులోకి వస్తాయి. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గూగుల్ సర్టిఫికేట్లు, ఇండస్ట్రీ రెడీ స్కిల్స్ అందిస్తారు. %**×% ఆధారిత లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యా ప్రక్రియను మరింత సమర్థవంతం చేస్తారు. 50 వేల మంది విద్యార్థులు ఈ భాగస్వామ్యం ద్వారా ప్రయోజనం పొందుతారు. ఇది వారి ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది. గూగుల్ సంస్థ నుంచి ఇండియా హెడ్-ఎడ్యుకేషన్ %G% ఎడ్‌టెక్ వైభవ్ కుమార్ శ్రీవాస్తవ ఈ ఒప్పందంపై సంతోషం వ్యక్తం చేశారు. మల్లారెడ్డి గ్రూప్‌తో ఈ భాగస్వామ్యం భారత విద్యా రంగంలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు మార్గం సుగమం చేస్తుంది. గూగుల్ క్లౌడ్ టెక్నాలజీ ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు సాధిస్తారని తెలిపారు. గూగుల్‌తో ఈ భాగస్వామ్యం మా విద్యాసంస్థలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. విద్యార్థులు %**×%, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఫ్యూచర్ టెక్నాలజీలలో నిపుణులవుతారని మల్లారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిన్నెంల అక్టోబర్(ప్రజా జ్యోతి): చిన్నెంల మండలం గుంజలూరు గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి,మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్,ఆర్‌ఆర్ గార్ల ఆలోచన మేరకు ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.రైతులకు ఉచిత కరెంట్,రుణ మాఫీ, రైతు భరోసా,500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో సూర్యాపేట జిల్లాలో ఎస్సారెస్పీ పేజ్ 2 నీళ్ల కోసం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చేసిన కృషి ఫలితమే తన మరణించిన తర్వాత కూడా గుర్తు ఉండిపోయే విధంగా ఎస్సారెస్పీ పేజ్ 2 ఆర్ డి ఆర్ పేరు పెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదు లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.తేమ 17 శాతం ఉండాలని,బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న



నాయక్,మాజీ జడ్పీటిసి చింతమల్ల రమేష్,మాజీ సర్పంచ్ లు దొనకొండ వీరయ్య,అమరారపు శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య,మాజీ వార్డు సెంబర్లు సుంకరి ఉపేందర్,ఐత రాజు రాములు,సుంకర వీరయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్,బొల్లికొండ సైదులు,వీరబోయిన వీరయ్య,ఏపీఎం వెంకయ్య,సిసి జెర్రిపోతుల సైదులు,ఐకెపి నిర్వహణ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి స్కూల్లో ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీంపై ప్రగతిని సమీక్షించారు.బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య జరిగిన ఒప్పందం లో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాలల యాజమాన్యాలకు పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్‌గా దృష్టి సారించాలి పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కలెక్టర్లకు సూచించారు. 'బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు రాకపోతే కొన్నిచోట్ల పాఠశాలలు మూత వేశారని సమాచారం ఉంది. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు ఎప్పటికప్పుడు రాకపోతే కొన్ని పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఉందని అధికారులు నివేదిస్తున్నారు. కేవలం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపై ఆధారపడితే అది ప్రముఖ పాఠశాల ఏ విధంగా అవుతుంది?అని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. డీఈవో లు వెంటనే అన్ని బెస్ట్ అవైలబుల్ స్కూల్సును సందర్శించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? ప్రభుత్వ నిబంధనలు సరిగా పాటిస్తున్నారా? లేదా? ఆయా పాఠశాలల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయి? వెంటనే నివేదిక సమర్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. గడిచిన ఏడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల వివరాలను సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. ప్రస్తుతం ఆ విద్యార్థులంతా ఎక్కడ ఉన్నారు?, ఏం చేస్తున్నారు?, ఉన్నత విద్యకు వెళ్లారా ?లేదా? తదితర వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు స్వయంగా పర్యవేక్షించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కొనసాగుతున్న పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారు. ఈసమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగిత రాణా, ఫిక సంక్షేమ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాశ్, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ సినిమాలు, పాటలు, హోర్డింగ్స్‌పై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

హిందీ ఉపయోగాన్ని నిషేధిస్తుంది. ఈ బిల్లును అసెంబ్లీలో స్టాలిన్ ప్రవేశపెట్టనున్నారు. ఇది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బలవంతంగా హిందీ రుద్దటాన్ని వ్యతిరేకిస్తూ ఈ చట్టం తీసుకు వస్తున్నామని చెబుతున్నారు. తమిళ భాష, సంస్కృతి రక్షణకు కట్టుబడి ఉందని ప్రభుత్వం చెబుతోంది. పబ్లిక్ ప్రదేశాల్లో, వ్యాపారాల్లో హిందీలో ప్రకటనలు, సైన్‌బోర్డులు నిషేధం. తమిళ భాషను ప్రాధాన్యత ఇవ్వాలి. థియేటర్లలో, పబ్లిక్ ఈవెంట్లలో హిందీ సినిమాలు, పాటలు ప్రదర్శించడం, ప్లే చేయడం బ్యాన్. తమిళ సినిమాలు, పాటలకు ప్రోత్సాహం. ఇతర నిషేధాలు: రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా హిందీ ఉపయోగం శిక్షార్హం. ఇది రాజ్యాంగానికి అనుగుణంగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ బిల్లును రూపొందించడానికి లీగల్ ఎక్స్‌పర్టులతో ఎమర్జెన్సీ మీటింగ్ ఇప్పటికే నిర్వహించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రి కె. పొన్ముడి ఇది తమిళ భాషకు గౌరవం, ప్రాధాన్యత ఇవ్వడం మాత్రమేనని చెబుతున్నారు. ఈ చట్టం ఆమోదం పొందితే, భారతదేశంలో భాషా సంబంధిత చట్టాల్లో అత్యంత కఠినమైనది అవుతుంది. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం ద్వారా 'త్రీ-లాంగ్వేజ్ ఫార్ములా' (తమిళ, ఇంగ్లీష్, హిందీ)ను డీఎంకే వ్యతిరేకిస్తోంది. డీఎంకే దీన్ని 'హిందీ బలవంతంగా రుద్దడం'గా చూస్తోంది. హిందీ నేర్చుకోవాలని బలవంతం చేస్తే తమిళుల ఆత్మగౌరవాన్ని అడుకోవడమేనని స్టాలిన్ చెబుతున్నారు. తమిళనాడు 'టూ-లాంగ్వేజ్ పాలసీ' (తమిళ, ఇంగ్లీష్) వల్ల విద్య, ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్‌లో ముందుందని ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు పాలసీని కూడా తీసుకు వచ్చారు. బీజేపీ ఈ చర్యను 'అసాధారణం, రాజకీయ డైవర్షన్'గా విమర్శించింది. తమిళనాడులో హిందీ వ్యతిరేకత 1930లు, 1950ల యాంటీ-హిందీ ఆందోళనల నుంచి మొదలైంది. ఈ బిల్ 2026 అసెంబ్లీ ఎన్నికల ముందు వస్తుండటం, ఓటర్ల పోలరైజేషన్‌కు దారి తీస్తుందని విమర్శకులు అంచనా వేస్తున్నారు.


## అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

మొదటిపేజీ తరువాయి..

2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

## ఈనెల 19న జూబ్లీహిల్స్‌లో కేసీఆర్ రోడ్డు షో

హైదరాబాద్,అక్టోబర్15(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌లో అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రధాన పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టాయి. తమ సిట్టింగ్ స్థానమైన జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. బీఆర్ఎస్ రాజకీయ భవిష్యత్ కు అత్యంత కీలకంగా మారిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కారు పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అన్ని పార్టీ కంటే ముందే దివంగత నేత మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీతను తమ అభ్యర్థిగా ప్రకటించిన అధినేత కేసీఆర్ నిన్న ఆమెకు బీఫామ్ అందజేశారు. ఇవాళ కేటీఆర్ తోపాటు వెళ్లిన సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించిన బీఆర్ఎస్ శ్రేణులకు తమ బాస్ కేసీఆర్ మరో గుడ్‌న్యూస్ చెప్పారు.ఈ ఏడాది ఏప్రిల్‌లో వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ తర్వాత రాజకీయంగా ప్రజాక్షేత్రంలో కనిపించని కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో అడుగుపెట్టబోతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉప ఎన్నికల్లో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్న అధినేత.. ప్రచారానికి రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఈ నెల 19న భారీ స్థాయిలో రోడ్డు షో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. రోడ్డు షోలో కేసీఆర్ హాజరవుతారనే ప్రచారం జరుగుతోంది. తమ అభ్యర్థి సునీతకు బీఫామ్ అందజేసే సమయంలో అద్దెర్య పడొద్దని తాను జూబ్లీహిల్స్ ప్రచారానికి వస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ప్రచారంలో కేసీఆర్ పాల్గొంటే ఆరునెలల తర్వాత రాజకీయ వనవాసం వీడినట్లు అవుతుందనే చర్చ జరుగుతోంది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967